**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:204 | బుధవారం ఫిబ్రవరి 18, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## విశాఖపట్నం చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



2లో

## ఏప్రిల్‌లో బెంగాల్, తమిళనాడు ఎన్నికలు..!




2లో

## కమల్‌హాసన్ 'ఎంఎన్ఎం' పార్టీకి టార్చిలైట్ గుర్తు



2లో

# లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం

**ఇప్పటికే హైదరాబాద్‌లో ఎన్నో లైఫ్ సైన్సెస్ కంపెనీలు**

**బయో ఏషియా సదస్సులో విదేశీ ప్రతినిధులతో సీఎం చర్చలు**



హైదరాబాద్‌లో లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులు, కంపెనీలు పెట్టాలని యోచించే గ్లోబల్ ఇన్వెస్టర్లకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. హైదరాబాద్ మహానగరంలో ఇప్పటికే ఎన్నో లైఫ్ సైన్సెస్ కంపెనీలు హైదరాబాద్‌లో జీసీసీ(గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్)లను ఏర్పాటు చేశాయని గుర్తు చేశారు. ఇదే విషయమై మరింత లోతుగా దృష్టి సారించడానికి, గ్లోబల్ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు ఇన్నోవేషన్ సెంటర్‌లను సులభతరం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఫ్యూచర్ సిటీలో జిసిసిల కోసం ఒక ప్రత్యేక జోన్‌ను నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బయో ఏషియా సదస్సు-2026 జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్... లైఫ్ సైన్సెస్ రంగంలో గ్లోబల్ కంపెనీల ప్రతినిధులు, ఎగ్జిగ్యూటివ్‌లతో భేటీ అయ్యారు.ఫ్రాన్స్ లో తన ప్రపంచ ప్రధాన కార్యాలయంతో సనోఫీ నుండి విడిపోయిన గ్లోబల్ కన్స్యూమర్ హెల్త్‌కేర్ కంపెనీ అయిన ఒపెల్లా హెల్త్‌కేర్, పేజి 2లో

# డియర్ ఫ్రెండ్..

## ముంబయిలో కలుద్దాం:

- సాదర స్వాగతం: మూడు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చిన మెక్రాన్‌కు ప్రధాని మోదీ ఎక్స్ (ట్విటర్) వేదికగా "డియర్ ఫ్రెండ్" అని సంబోధిస్తూ ఘనస్వాగతం పలికారు.
- ముంబయి రాక: సోమవారం రాత్రి ముంబయి చేరుకున్న మెక్రాన్‌కు మహారాష్ట్ర గవర్నర్ ఆచార్య దేవవ్రత్, సీఎం దేవేంద్ర ఫడణవీస్ విమానాశ్రయంలో స్వాగతం పలికారు.
- చారిత్రక రక్షణ ఒప్పందం: ఈ పర్యటనలో రూ. 3.25 లక్షల కోట్ల విలువైన 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుపై ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ఇది ఖరారైతే దేశ చరిత్రలోనే అతిపెద్ద రక్షణ ఒప్పందంగా నిలుస్తుంది.

**మెక్రాన్‌కు ప్రధాని మోదీ స్వాగతం**



2లో

## చంద్రబాబు విజన్‌కు ప్రపంచ గుర్తింపు

- ముఖ్యమంత్రి పాలనపై బిల్ గేట్స్ ప్రశంసలు
- రియల్ టైమ్ గవర్నెన్స్‌పై అంతర్జాతీయ ఆసక్తి
- డిజిటల్ విప్లవంలో చంద్రబాబుది కీలక పాత్ర
- స్వర్ణాంధ్ర-2047కు గేట్స్ ఫౌండేషన్ మద్దతు



2లో

## అసెంబ్లీకి హాజరుకావడం ఎమ్మెల్యేల విధి

- అలా రానివారిని రీకాల్ చేయాల్సిందే
- ఎపి స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.. అసెంబ్లీ లాబీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు చిట్‌చాట్ చేశారు.



2లో

## శివుడికి ప్రసాదంగా డ్రగ్స్.. సీపీ సజ్జనార్ పోస్టుతో పోలీసుల యాక్షన్



హైదరాబాద్: మహా శివరాత్రి రోజున దేవుడికి మాదకద్రవ్యాలు చూపిస్తూ కొందరు రీల్స్ చేయడంపై హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ వ్యవహారంపై వెంటనే స్పందించిన చార్మినార్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఫలక్‌నుమా జంగమ్మెట్‌కు చెందిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. 2లో

## తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు



2లో

**మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి ప్రోత్సాహం ఇచ్చే లక్ష్యంతో నిర్వహిస్తున్న రెండో విడత సీఎం కప్ 2025 -26 కు సాంకేతిక హంగులు సమకూర్చి క్రీడాకారులకు ఇష్టమైన సమాచార వ్యవస్థ ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్లో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో విడత సిఎం కప్ ఆప్‌ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఎండి డాక్టర్ సోని బాలాదేవి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ క్రీడా రంగానికి పెద్ద పీట వేసే లక్ష్యంతో మట్టిలో మాణిక్యాలను గుర్తించే విధంగా తెలంగాణ క్రీడా శాఖ సీఎం కప్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

## తాను జాతిపితనని కేసీఆర్ ఏనాడూ అనలేదు: కేటీఆర్




2లో

హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ తాను జాతిపితనని ఏనాడూ చెప్పుకోలేదని, తమ జాతికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన నేతను ప్రజలు అలా పిలుచుకుంటున్నారని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కేసీఆర్ 72వ జన్మదినం సందర్భంగా తెలంగాణ భవన్‌లో జరిగిన వేడుకల్లో కేటీఆర్ , హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితర నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 17**
మహబూబాబాద్ మున్సిపాలిటీ 6వ వార్డులో బి ఆర్ఎస్ అధినేత మన ప్రియతమ నాయకులు తెలంగాణ జాతి పిత ,తెలంగాణ రాష్ట్ర సాధకులు ,తెలంగాణ తొలి ముఖ్యమంత్రికేసీఆర్ జన్మదినం సందర్భంగామహబూబాబాద్ మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ బేతోలు భూక్య బుజ్జి రాంజీ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్ నిర్వహించి కెసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమాలు షేక్ యూసుఫ్. గుండెపినేని రవీందర్రావు. షేక్ ఖాదర్ బాబా. గద్దపాటి సంతోష్. అనపర్తి మదన్. సిరికొండ కృష్ణ. పాల్వాయి సుధాకర్ ఏర్పుల ప్రశాంత్. గద్దపాటి వేణు. గుగులోతు సీతారాం. షేక్ ?ఖాజా. సుధన బోయిన వెంకన్న. ఎర్రం రమేష్. పోలేపొంగు సర్వయ్య. షేక్ గౌస్ ఎర్ర అరుణ్.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

## కాలకార్మికునిగా చట్టాలని ఇంప్లిమెంట్ చేయాలి



**సికింద్రాబాద్ జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 17**
ప్రతి మంగళవారం
టీజీఎస్ ఆర్టీసీ రాణిగంజ్ డిపోలో గల నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ కార్మికుల తలరాతను మార్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వారి విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం రోజున జ్ఞాన పూలమాల యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది బహుజన కార్మికులు ఏకమై కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరుగుతుంది 243 వారం
పూలమాలు ఇప్పిచ్చినవారు కే మల్లేష్ కండక్టర్ డి రామచంద్ర జంకి రెడ్డి కుమార ఆర్ ఎన్ నాయక్ ఎం శ్రీనివాస్ జీవన్ శ్రామిక్ కే రవీందర్ మేకల రాజేందర్ సుద్దల సురేష్ ఎం గోపి మరియు వెయ్యడం జరిగినది వారం వారం ప్రతి ఒక్కరికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది ప్రతి ఒక్కరు జ్ఞాన పూలమాల వేయవచ్చును జై భీమ్ జై జై భీమ్ మా తలరాతలు మార్చిన పూలమాల నివాళులు

# సమస్యలు పరిష్కరించాలని.. సీఎం చంద్రబాబును కలిసిన ఎంపీ వేమిరెడ్డి దంపతులు



ఇందుకూరుపేట: కోవూరు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు తోడ్పాటు అందించాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.. సీఎం చంద్రబాబును కోరారు. మంగళవారం అమరావతిలోని సీఎం కార్యాలయంలో వారు సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా కనిగిరి రిజర్వాయర్ పనులను త్వరితగతిన చేపట్టాలని సీఎంను కోరారు. ముదివర్తి - ముదివర్తి పాలెం వరకు కాజ్ వే నిర్మాణ పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గంగపట్నం, పల్లిపాలెం గ్రామంలో ఉప్పుటేరు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. బుచ్చిరెడ్డిపాలెం ఫైర్ స్టేషన్‌కు కావాల్సిన అదనపు సిబ్బందిని నియమించాలని సీఎంను కోరారు.

## వంతల గుమ్మిలో ఘోర ప్రమాదం.. ముగ్గురు స్నేహితులు మృతి

పాడేరు: జాతరకు వెళ్లి తిరిగివస్తుండగా జరిగిన ప్రమాదం ముగ్గురు స్నేహితులను బలి తీసుకుంది. ఈ ఘటన వంతలగుమ్మి సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గెమ్మలి రమేశ్ (22), సిదరి శ్రీధర్ పౌలు (17), రేగం సూర్యప్రకాష్(21) ముగ్గురు స్నేహితులు. శివరాత్రి సందర్భంగా హుకుంపేట మండలంలో జరిగిన మత్స్యగుండం జాతరకు వెళ్లారు. అనంతరం తిరిగి తమ స్వగ్రామాలకు వస్తుండగా వంతలగుమ్మి సమీపంలోని

# అసెంబ్లీకి హాజరుకావడం ఎమ్మెల్యేల విధి

మొదటిపేజీ తరువాయి
అయితే, విధులు సక్రమంగా నిర్వర్తించని ఎమ్మెల్యేలను ప్రజలు రీకాల్ చేయాలంటూ పిలుపునిచ్చారు.. అసెంబ్లీకి హాజరుకావడం ఎమ్మెల్యేల విధి అని స్పష్టం చేశారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. కొందరు సభ్యులు సభకు హాజరుకాకుండానే జీతాభత్యాలు తీసుకుంటున్నారని.. సభకు హాజరుకాని సభ్యులకు జీతం కట్ చేయాలి కదా? అని ప్రశ్నించారు.. ఈ అంశాలన్నీ జాతీయ స్థాయిలో చర్చ చేపట్టామని? ఈ నిబంధన దాదాపు 8 దేశాల్లో అమల్లో ఉందన్నారు. ఇక, అసెంబ్లీలో నూతనంగా ప్రవేశపెట్టిన డిజిటల్ అటెండెన్స్ బాగా పని చేస్తోందన్నారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. కాగా, తమకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలనే ప్రధాన డిమాండ్‌తో అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడం లేదు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. మొక్కుబడిగా.. అసెంబ్లీ ప్రారంభమైన తొలిరోజు హాజరై.. ఆ తర్వాత సమావేశాలకు దూరంగా ఉంటున్నారు.. మండలికి హాజరైన శాసన సభకు మాత్రం హాజరుకాకపోడంతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు పలు సందర్భాల్లో ఎమ్మెల్యేల హాజరు విషయంపై చంలన వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే..

# తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు

యువకులు, విద్యార్థులు వ్యసనాల బారిన పడకుండా మైదానాలకు తరలి రావాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో దాదాపు నాలుగున్నర లక్షల మంది క్రీడాకారులు గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా స్థాయిలో పాల్గొని అందులోంచి 22,000 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు.క్రీడాకారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేసే విధంగా సీఎం కప్ గేమ్స్ పేరిట నీలమణి యాప్ ద్వారా ఏఐ కాల్ సెంటర్ ద్వారా 24 గంటల సమాచారాన్ని క్రీడాకారులకు అందుబాటులో ఉంచడం అభినందనీయమని అన్నారు. 44 క్రీడాంశాలు 12 జిల్లాల వ్యాప్తంగా జరుగుతున్న ఈ పోటీలు విజయవంతం కావాలని ఈ క్రీడలనుంచి మంచి ఛాంపియన్లు వృద్ధిలోకి రావాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు పలువురు పాల్గొన్నారు.

# తాను జాతిపితనని కేసీఆర్ ఏనాడూ అనలేదు: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి
72 కిలోల కేక్ కోశారు. కేసీఆర్ ఉద్యమ ప్రస్థానం, పదేళ్ల పాలనపై తయారు చేసిన డాక్యుమెంటరీని విడుదల చేశారు.
ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉద్యమకారుల మీదకు తుపాకులు తీసుకొని దాడికి వెళ్లిన వారికి జాతి నిర్వచనం ఎలా తెలుస్తుందని అన్నారు. జై తెలంగాణ నినాదం ఇవ్వడానికి భయపడే వారికి, కిరాయి సర్కార్‌కు, తెలంగాణ సోయి లేని వారికి జాతి విలువ ఎప్పటికీ తెలియదని వ్యాఖ్యానించారు. "తెలంగాణలో ప్రజల బాగోగులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరులు, విద్యార్థి అమరవీరుల జాతి మాది. గిరి గీసి కొట్లాడే తెగువ ఉన్న కేసీఆర్ జాతి మాది. రాష్ట్రంలో తెలంగాణవాదుల జాతి, తెలంగాణ ద్రోహుల జాతి మాత్రమే ఉన్నాయి. మాది ఫైటర్ల జాతి, వారిది ద్రోహుల జాతి. నా తండ్రి తెలంగాణ జాతికి హీరో అన్న విషయం వాస్తవం. కొంతమంది కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామని అంటున్నారు. తెలంగాణనే కేసీఆర్ ఆనవాళ్లు అయినప్పుడు ఎలా చెరిపేస్తారు? ఐకమత్యంగా కలిసికట్టుగా కదం తొక్కి మళ్లీ గులాబీ జెండా ఎగరేసి కేసీఆర్‌ను సీఎం చేయడమే జన్మదినం సందర్భంగా ఇచ్చే చిరుకానుక" అని కేటీఆర్ తెలిపారు.

## శివుడికి ప్రసాదంగా డ్రగ్స్.. సీపీ సజ్జనార్ పోస్టుతో పోలీసుల యాక్షన్

మొదటిపేజీ తరువాయి
తదుపరి చర్యల నిమిత్తం ఫలక్‌నుమా పోలీసులకు అప్పగించారు.
ఏం జరిగిందంటే..
శివరాత్రి రోజున శివుడికి దైవప్రసాదం పేరుతో కొందరు యువకులు మాదకద్రవ్యాలు ప్రదర్శించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోను సీపీ సజ్జనార్ 'ఎక్స్'లో పోస్టు చేశారు. దేవుడికి మాదకద్రవ్యాలు చూపించడం అత్యంత హేయమైన చర్య అని, వికృతమైన ఉన్మాదమని అన్నారు.
"సాహసం చేశామని అనుకుంటున్నారా!? అస్సలు కాదు. ఇది కటకటాల వెనుకకు చేర్చే తీవ్రమైన నేరం! ఒక్కసారి ఎన్‌డీపీఎస్ చట్టం ప్రయోగిస్తే.. జీవితాంతం పశ్చాత్తాపపడాల్సి వస్తుంది. లైకుల కోసం లోకాన్నే మరిచి.. వ్యూస్ కోసం విలువలనే వదిలి.. రీల్స్ కోసం రోడ్డున పడి.. మత్తులో మునిగి.. జీవితాలను నాశనం చేసుకుంటారా? క్షణికానందం ఇచ్చే లైకులు, వ్యూస్ కోసం మీ బంగారు భవిష్యత్తును బలిపెట్టకండి. ఇటువంటి చర్యలను ఏమాత్రం ఉపేక్షించం. బాధ్యులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం. సోషల్ మీడియాను మీ సృజనాత్మకతకు వేదికగా మార్చుకోండి.. వ్యసనాలకు వాకిలిగా కాదు" అని పోస్టులో పేర్కొన్నారు. పోలీసులు స్పందించడంతో ఆ విషయాన్ని కూడా సీపీ పోస్టు చేశారు. చట్టం వేసే శిక్ష జీవితకాలం వెంటాడుతుందని హెచ్చరించారు.

# లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం

మొదటిపేజీ తరువాయి
దాని జిసిసి కార్యకలాపాలను 42,000 చదరపు అడుగుల సౌకర్యంతో విస్తరిస్తోంది. వచ్చే ఏడాదిలోపు 500 ఉద్యోగాలను ఈ కంపెనీలను సృష్టించనుంది. జీఏపీఎఫ్ఏ ఇండోనేషియా విభాగమైన వాక్సిండో యానిమల్ హెల్త్ ప్రైవేట్ లిమిటెడ్, జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక బీఎస్ఎల్-3 వ్యాక్సిన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ కేంద్రం కోళ్లు, పశువులు, స్వైన్. ఆక్వాకల్చర్ కోసం వ్యాక్సిన్‌లను ఉత్పత్తి చేయడంపై దృష్టి పెడుతుంది. ఎఐ, డేటా సైన్స్ కంపెనీగా పేరొందిన ట్రైడెన్స్ ఐఎన్సీ, ఏఐ-ఆధారిత హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ పై కీలక సేవలు అందించిన సంస్థ, తన హైదరాబాద్ కార్యకలాపాలను నిర్వహించాలని ప్రకటించింది. ఈ కేంద్రం సుమారు 18,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండగా, దీనిలో ప్రపంచ స్థాయి కార్యకలాపాలను నిర్వహించ తలపెడుతున్నది. దీంతో ఏఐ ఆధారిత హెల్త్ కేర్ రంగంలో మరింత అత్యాధునికత రానుంది. భారతదేశ లైఫ్ సైన్సెస్ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆర్ఎక్స్ ప్రాపె÷-లలెంట్ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో భారీ స్థాయిలో ఫార్మాట్ లైఫ్ సైన్సెస్ క్యాంపస్‌ను అభివృద్ధి చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 12 ఎకరాల స్థలంలో విస్తరించి ఉన్న 1 మిలియన్ చదరపు అడుగుల అడ్వాన్స్డ్ ల్యాబ్, మౌలిక సదుపాయాలను కలిగి ఉంటుంది. ఇది రాబోయే ఆరు సంవత్సరాలలో మరింత విస్తృతం కానున్నదని మీటింగులో చర్చకు వచ్చింది.

# విశాఖపట్నం చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

మొదటిపేజీ తరువాయి
విశాఖపట్నం: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విశాఖపట్నం చేరుకున్నారు. ఐఎన్ఎస్ డేగాకు వచ్చిన రాష్ట్రపతికి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి స్వాగతం పలికారు. వీరితోపాటు ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాస్, ఉన్నతాధికారులు ఉన్నారు. విశాఖ తీరంలో ఫిబ్రవరి 18న అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష-2026 జరగనుంది. ఈ సమీక్షకు రాష్ట్రపతి హాజరుకానున్నారు. 19న మిలాన్, ఇంటర్నేషనల్ సిటీ పరేడ్, 20న ఐయాన్ కానైవ్ ఆఫ్ చీఫ్స్ కార్యక్రమాలు జరగనున్నాయి.

## డియర్ ఫ్రెండ్.. ముంబయిలో కలుద్దాం: మెక్రాన్‌కు ప్రధాని మోదీ స్వాగతం

మొదటిపేజీ తరువాయి
భారత పర్యటనకు వచ్చిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్‌ను ప్రధాని మోదీ స్వాగతించారు. ముంబయిలో కలుద్దామంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.
"భారత్‌కు స్వాగతం. ఈ పర్యటనలో భారత్-ఫ్రాన్స్ సంబంధాలను మరో స్థాయికి తీసుకెళ్లేందుకు ఎదురుచూస్తున్నాం. మన చర్చలు వివిధ రంగాల్లో రెండు దేశాల సహకారాన్ని బలోపేతం చేస్తాయని, ప్రపంచ పురోగతికి దోహదం చేస్తాయని విశ్వసిస్తున్నాను. ముంబయి, దిల్లీల్లో మీతో భేటీ అయ్యేందుకు ఎదురుచూస్తున్నాను" అని ఎక్స్‌లో మోదీ (గ్రావీ వీశీఐఅ) రాసుకొచ్చారు. ఈ సందర్భంగా మెక్రాన్‌ను ఫ్రెండ్ అని సంబోధించారు. తన మూడు రోజుల భారత్ పర్యటన గురించి మెక్రాన్ చేసిన పోస్టుకు మోదీ ఈవిధంగా బదులిచ్చారు.
సోమవారం రాత్రి మెక్రాన్ ముంబయికి చేరుకున్నారు. ఆయనకు ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో మహారాష్ట్ర గవర్నర్ ఆచార్య దేవవ్రత్, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్వాగతం పలికారు. 19న దిల్లీలో జరిగే 'ఏఐ ఇంపాక్ట్ సమిట్'లో మెక్రాన్ పాల్గొంటారు. భారత్‌కు 114 రఫేల్ యుద్ధవిమానాల సరఫరాకు మెక్రాన్ పర్యటన సమయంలోనే ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ఈ కాంట్రాక్టు విలువ రూ.3.25 లక్షల కోట్లు. ఇది ఖరారైతే దేశ చరిత్రలో అతిపెద్ద రక్షణ ఒప్పందంగా నిలవనుంది. ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో 2026పై ప్రధాని మోదీ స్పందించారు. అది ఆలోచనలు, ఉద్దేశాలు, ఆవిష్కరణల సమాహారం అని అభివర్ణించారు.

# ఏప్రిల్‌లో బెంగాల్, తమిళనాడు ఎన్నికలు..!

మొదటిపేజీ తరువాయి
పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు ఎన్నికల కమిషన్ వర్గాలు వెల్లడించాయి. ఈ రెండు రాష్ట్రాలతో పాటు అస్సాం, కేరళ, పుదుచ్చేరిలలో ఒకేసారి పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్ ను మార్చి మధ్యలో ఈసీ విడుదల చేసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల సన్నద్ధతను అంచనా వేయడానికి ఈసీ అధికారులు ఇప్పటికే పర్యటన ప్రారంభించారు. ప్రస్తుతం అస్సాంలో ఉన్నారు.
పుదుచ్చేరి అసెంబ్లీ పదవీకాలం జూన్ 15న ముగుస్తుండగా.. అస్సాం, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌ల పదవీకాలాలు మేలో ముగుస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో ఈసీ నిర్వహిస్తోన్న 'సర్' ప్రక్రియ ముగింపు దశకు చేరుకుంది. పుదుచ్చేరి ఓటర్ల తుది జాబితాను ఫిబ్రవరి 14న ప్రచురించింది. తమిళనాడు తుది జాబితాను నేడు విడుదల చేయనుంది. అస్సాంలో ఫిబ్రవరి 10న, కేరళలో ఫిబ్రవరి 21న, పశ్చిమ బెంగాల్లో ఫిబ్రవరి 28న తుది జాబితాలు విడుదలకానున్నాయి.

# కమల్‌హాసన్ 'ఎంఎన్ఎం' పార్టీకి టార్చిలైట్ గుర్తు

మొదటిపేజీ తరువాయి
కమల్ హాసన్ మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీకి భారత ఎన్నికల సంఘం టార్చిలైట్ గుర్తును కేటాయించింది. పుదుచ్చేరిలో ఎన్నికల కోసం ఈ గుర్తును కేటాయించినట్లు మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో అక్కడ అన్ని నియోజకవర్గాల్లో ఈ గుర్తుతో ఎంఎన్ఎం బరిలోకి దిగనుంది.
విడుదలకు ముందు 'పేరు' మార్పు.. మేకర్స్ నిట్టూర్పు!
ఈ ఏడాది శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గుర్తింపుపొందని రాజకీయ పార్టీలు గుర్తు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల కమిషన్ ఇటీవల కోరిన సంగతి తెలిసిందే. ఈ మేరకు.. దిల్లీలోని ప్రధాన ఎన్నికల కమిషన్ కార్యాలయంలో ఎంఎన్ఎం పార్టీ పది చిహ్నాలు ఉన్న జాబితాను అందించి, వాటిలో ఒక దానిని కేటాయించాలని విజ్ఞప్తి చేసింది. తమిళనాడులో జరగనున్న ఎన్నికల్లో కూడా ఈ పార్టీ ఇదే గుర్తుతో పోటీ చేయనుంది. అవినీతిని నిరోధించడమే లక్ష్యంగా కమల్‌హాసన్ (ఖుఝశ్రీ ఝుయిఅ) 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించిన సంగతి తెలిసిందే.

# చంద్రబాబు విజన్‌కు ప్రపంచ గుర్తింపు

మొదటిపేజీ తరువాయి
విజన్ ఉన్న నాయకుడి విలువ ప్రపంచానికి తెలిసిందని, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనా విధానాన్ని, టెక్నాలజీ దూరదృష్టిని ప్రశంసించడం రాష్ట్రానికి గర్వకారణమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రాన్ని బిల్ గేట్స్ సందర్శించి, రియల్ టైమ్ గవర్నెన్స్ విధానాన్ని సమగ్రంగా పరిశీలించడం చంద్రబాబు విజన్‌కు దక్కిన ప్రపంచ స్థాయి గుర్తింపు అని పేర్కొన్నారు. చంద్రబాబు గ్లోబల్ స్థాయి దూరదృష్టి కలిగిన నాయకుడని బిల్ గేట్స్ కొనియాడారని పల్లా వివరించారు. డిజిటల్ గవర్నెన్స్‌ను ప్రజల జీవితాలతో ఇంత సమర్థంగా మేళవించిన నాయకుడు చాలా అరుదని గేట్స్ వ్యాఖ్యానించినట్లు తెలిపారు. ప్రపంచ వేదికలపై తాను సిద్ధాంతపరంగా వివరిస్తున్న అంశాలను చంద్రబాబు క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపారని గేట్స్ స్పష్టం చేశారన్నారు. భారతదేశ డిజిటల్ విప్లవంలో ప్రధాని నరేంద్ర మోదీతో పాటు చంద్రబాబు కీలక పాత్ర పోషిస్తున్నారని బిల్ గేట్స్ పేర్కొన్నట్లు వెల్లడించారు. టెక్నాలజీని ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో ఉపయోగించడం చంద్రబాబు ప్రత్యేకత అని కొనియాడారన్నారు. తొలినాళ్లలో చంద్రబాబును కలిసినప్పుడే ఆయనలో అసాధారణ ముందుచూపు కనిపించిందని, నాటి సింగపూర్ ప్రధాని స్థాయిలో ఆలోచించిన భారతీయ నాయకుడు ఆయనేనని గేట్స్ గుర్తు చేసుకున్నట్లు పల్లా పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాలను సాధించడంలో గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ముందుకు సాగేందుకు సిద్ధంగా ఉన్నామని బిల్ గేట్స్ ప్రకటించడం విశేషమన్నారు. ఆరోగ్య రంగంలో అమలు చేస్తున్న సంజీవని కార్యక్రమాన్ని అద్భుతమైన మోడల్‌గా గేట్స్ ప్రశంసించారని తెలిపారు. చంద్రబాబును తన 'పాత మిత్రుడు'గా గేట్స్ అభివర్ణించడం మూడు దశాబ్దాల పరస్పర గౌరవానికి నిదర్శనమన్నారు. 90వ దశకంలో హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ ఏర్పాటుకు చంద్రబాబు ఇచ్చిన మద్దతే నేటి డిజిటల్ పాలనకు పునాది అని బిల్ గేట్స్ స్పష్టం చేసినట్లు పల్లా శ్రీనివాసరావు తెలిపారు.

# సీసీ రోడ్డు నిర్మాణాం చేయడానికి బయ్యారం స్మశానవాటికను పరిశీలించిన మాజీ సింగిల్ విండో చైర్మన్.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 17**

ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు బయ్యారం స్మశాన వాటికకు సిసి రోడ్లు నిర్మాణం, పూజాగది, సోలార్ లైట్, మంచినీటి సౌకర్యం ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి తెలిపారు. బయ్యారం మండల కేంద్రంలో స్మశాన వాటికకు వెయ్యబోయే నూతన సీసీ రోడ్ల పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి, పనులు నాణ్యతగా మరియు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇల్లందు శాసనసభ్యుల ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు దశలవారీగా అమలు చేస్తున్నమని, లింగమంతుల గుడి నుండి ఎంఆర్ఓ కార్యాలయం



(బయ్యారం) వరకు, అలాగే వెంకట్రాంపురం వైపు నూతన రోడ్ల నిర్మాణం పూర్తి చేయగా, ఆ పనుల్లో మిగిలిన నిధులు మరియు ఎమ్మెల్యే ఎంపీ నిధులతో ప్రజలకు ఉపయోగపడే విధంగా స్మశాన వాటికలో సీసీ రోడ్డు, పూజాగది నిర్మాణం, పెద్ద సోలార్ ఎల్ఈడి లైట్ల ఏర్పాటు పనులు ప్రారంభించినట్లు వివరించారు.

స్మశాన వాటికకు వెళ్లే మార్గం సౌకర్యవంతంగా ఉండటం వల్ల ప్రజలు వర్షాకాలంలోనూ ఇబ్బందులు లేకుండా వెళ్లగలరని, పూజాగది నిర్మాణంతో ఆచారాలు సక్రమంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందని, సోలార్ ఎల్ఈడి లైట్ల ద్వారా రాత్రి వేళల్లో భద్రత మరియు వెలుగు సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. బయ్యారం మండల కేంద్రంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమం ఎమ్మెల్యే, ఎంపీ నిధులతోనే అమలు అవుతోందని, ఇందులో ఎటువంటి సందేహం లేదని స్పష్టం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలపై కొంతమంది కావాలని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలు వాస్తవాలను గ్రహించలని కోరారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని, మండలాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిండిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 17: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా దేవరకొండ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ పాల్గొని కేక్ కట్ చేసి,పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వరరావు,పిఏసీఎస్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రావు,రాఘవాచారి,డిండి టౌన్ అధ్యక్షులు గిరమోని శ్రీను,పున్న లింగమయ్య,బల్ముల తిరుపతయ్య,పీర్ మహమ్మద్,పట్టణ పార్టీ యూత్ అధ్యక్షులు ఎండీ రషీద్,డిండి 5వ వార్డ్ మెంబర్ గుర్రం సురేష్,జైపాల్ నాయక్,మూడవత్ భాస్కర్ నాయక్,రామ లక్ష్మయ్య, రామచంద్రం,బల్మూరి



లక్ష్మయ్య,వడ్డెరగూడెం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఓర్సు ముత్యాలు,నజీర్,పిల్లి వెంకటయ్య,సింగరాజుపల్లి మాజీ సర్పంచ్ పొనుగోటి రవీందర్ రావు,తండు చంద్రయ్య,జంతుక రేనయ్య,ఒగ్గు హరీష్,జూలూరి వెంకటేష్,పొలం ఈశ్వర్,తండు శీను,మునగపాటి శీను,వినోద్,మద్దెల వెంకటేష్,తోకల మురళి,వేముల వెంకటేశ్వరరావు,చాత నరేందర్, సుంకరి చంద్రయ్య గౌడ్,బాసీద్, ఎండి ఖలీల్,బాబా,దేవేందర్,సూరి, షౌకత్,నజీర్,పార్టీ




నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి,

**తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 17 , 2026:**

ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ




పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు. బూత్



స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి - కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్లు, ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద నగర్ డివిజన్‌లో ఘనంగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 18**

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లో మాధవరం కాలనీ లో గల డివిజన్ పార్టీ కార్యాలయం దగ్గర మాజీ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ శిల్పి, దూరదృష్టి గల నాయకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తల తో కలిసి కేక్ కట్ చేసి కెసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు మాట్లాడుతూ,

“తెలంగాణ రాష్ట్ర సాధనలో కె సి ఆర్ పట్టుదల, త్యాగం, అంకితభావం చిరస్మరణీయం. ఆయన



నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించింది. రైతులకు, మహిళలకు, పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చారు. ఆయన చూపిన అభివృద్ధి దిశలోనే మేము పనిచేస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి కట్టుబడి ఉన్నాము అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల పెద్దభాస్కర్ రావు ,మాచర్ల భద్రయ్య, ఆంజనేయులు,బాబూరావు , ప్రవీణ్,విక్రమ్,ఈశ్వర్,వెంకట్ రెడ్డి,శ్రీనివాస్,రమణ రెడ్డి,రాజు ,సిల్వర్ మనీష్, సత్యనారాయణ,బాబు, రామచందర్, సోమయ్య,కొండలరావు, అనిల్ ,లక్ష్మణ్ ,నరసింహ రెడ్డి,వాసు, విద్యాసాగర్, రామారావు, శ్రీధర్, వెంకన్న, శేఖర్, రాము, శ్రీధర్ రావు, మురళి, రాజశేఖర్, వెంకటేశ్వర రావు,జై,కుమార్ యాదవ్,శ్రీనివాస్, ,వాసు,విజయ్ సాగర్,కిషన్ ,సోమేష్,రాజు,కేబుల్ రమేష్, రవీందర్, అరవింద్,నరేష్, సంతోష్, రామ్మూర్తి, రాజుయాదవ్,బిందెల్ రాము,శ్రీనివాస్ యాదవ్, సంతోష్, జగదీష్,నవీన్, వినయ్, మోహన్ చారి,రాము,సంతోష్, అనిత, శైలజ, రాధిక, కరుణ, అనురాధ,శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ను అందజేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 18**



కూకట్పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మంగళవారం నాడు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు చేతుల మీదుగా సి.యం రిలీఫ్ ఫండ్ ద్వారా ఫతేనగర్ డివిజన్ కు చెందిన కొక సాయి వెంకట్ చైతన్య తండ్రి : కొక శ్రీనివాస్ కి రూ.. 2,00,000 /- చెక్కును లబ్దిదారుకి అందజేశారు.

# హుజూర్నగర్ పారామెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గుండు వెంకటేశ్వర్లు ఏకగ్రీవ ఎన్నిక

హుజూర్నగర్ నియోజకవర్గంపారా మెడికల్ ఎండ్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులుగా హుజూర్నగర్ కుచెందిన గుండు వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నిక మన దక్షిణ భారతదేశంలో తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ తెలంగాణకు చెందిన ల్యాబ్ ఓనర్స్ మరియు ల్యాబ్ టెక్నీషియన్స్ అనేక దశాబ్దాలుగా రాష్ట్రస్థాయి నుండి పట్టణ సాయి వరకు ఒక యూనియన్ అంటూ లేక ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూ మన సమస్యలు పరిష్కరించడానికి అనేక మందితో చర్చలు సమావేశాలు సదస్సులు నిర్వహించి మన సమస్యలు మనమే పరిష్కరించుకోవడానికి మంచి అవకాశం వచ్చింది అందుకే హైదరాబాద్ కేంద్రంగా పారామెడికల్ అండ్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది . అందులో భాగంగా కోదాడలో జరిగిన తెలంగాణ పారామెడికల్ అండ్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ రాస్త్రా రాష్ట్ర అధ్యక్షులు పి వీరయ్య గారు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కిన్నెర రవీంద్ర గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గార్ల అజయ్ గార్ల ఆధ్వర్యంలో హుజూర్నగర్ మరియు కోదాడ నియోజక వర్గ స్థాయి కార్యవర్గం ఎన్నికలు జరిగాయి ఇందులో హుజూర్నగర్ నియోజకవర్గస్థాయి పారామెడికల్





అండ్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులుగా గుండు వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు గంట నాగరాజు జనరల్ సెక్రటరీగా కోల నవీన్ జాయింట్ సెక్రటరీగా పి నాగరాజు ట్రెజరర్ గా డి నరేందర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్గా కే సాయి ఎగ్జిక్యూటివ్ మెంబర్గా షరీఫ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అనంతరం ఎన్నికైన కార్యవర్గం అందరిని రాష్ట్ర కమిటీ సభ్యులు సన్మానించారు

# ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు శ్రీరామోజు సతీష్ చారి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 17 (జనసముద్రం)**

ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు శ్రీరామోజు సతీష్ చారి, శ్రీరామోజు జ్యోతి దంపతులకు వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యుల తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, సతీష్ చారి, జ్యోతి దంపతులు ఆయు రారోగ్యాలతో, ఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో జీవించాలని ఆకాంక్షించారు. దాంపత్య జీవితం ఆనందమయంగా, పరస్పర అనురాగంతో, శాంతి సమృద్ధులతో కొనసాగాలని అభిలషించారు.ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం శ్రీ సతీష్ చారి చేస్తున్న కృషి ప్రశంసనీయం అని సభ్యులు పేర్కొన్నారు. మీడియా రంగంలో నిష్పక్షపాత ధోరణితో, సమాజానికి సేవాభావంతో పనిచేస్తూ సంఘానికి మంచి గుర్తింపు



తీసుకొచ్చారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, సమాజానికి సేవలందిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, జర్నలిస్టులు స్నేహితులు పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పొనుగోటి అర్జున్ రావు, సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్ అధ్వర్యంలో తెలంగాణ జాతిపిత, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణ సంచాలు పేల్చి, కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నూతన కౌన్సిలర్లు దుడ్డు ఆంజనేయులు యాదవ్, ఏనుమల రమేష్, నాగిళ్ళ జగన్, అనూష శ్రీశైలం, ఎంగలి భాగ్యమ్మ రఘు లకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచ్ శ్రీను నాయక్. మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్. మాజీ కౌన్సిలర్ కమటం వెంకటయ్య.




కౌన్సిలర్స్ భాగ్యమ్మ రఘు. ఆంజనేయులు యాదవ్ రమేషు నాగిళ్ల జగన్. విక్రం. శ్రీశైలం అనూష. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్ గౌడ్. సైదులు గౌడ్ కోట శీను. బాలస్వామి. శంకర్ జంగయ్య. కొమ్ము ప్రసాద్. శివకుమార్. యాదయ్య. గోపి. మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మల్కాజ్‌గిరిలో హేమంత్ పటేల్ ఆధ్వర్యంలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు...

**మల్కాజ్‌గిరి17 ఫిబ్రవరి, జనసముద్రం న్యూస్**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు వేడుకలు మంగళవారం బిఆర్ఎస్ నాయకులు హేమంత్ పటేల్, బంటి యాదవ్ ఆధ్వర్యంలో

మల్కాజ్‌గిరి నియోజకవర్గం, నేరేడ్‌మెట్ లోని కేశవ్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు



పాల్గొన్నారు.

# మౌలాలిలో ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు సంబరాలు

**మల్కాజ్‌గిరి 17 ఫిబ్రవరి , జనసముద్రం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదినం సందర్భంగా మంగళవారం, మల్కాజ్‌గిరి నియోజకవర్గం, మౌలాలి డివిజన్ సీనియర్ నాయకుడు అమీనుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి పాల్గొని కేకు కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎడారిలాంటి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి, అభివృద్ధిలో రాష్ట్రాన్ని పదేళ్ల పాటు దేశంలోనే




అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు,

బిఆర్ఎస్ మహిళా, యువజన మైనారిటీ ఎస్సీ , ఎస్టీ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి వారి జాతరలో ముఖ్య అతిథిగా హాజరైన భీమ్ భరత్

### షాబాద్ మండల రిపోర్టర్ కీర్తి శేషులు కడుమూరు రాములు వారి సంస్మరణ సభ లో పాల్గొన్నారు చేవెళ్ళ నియోజకవర్గం ఇంచార్జీ

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 17 షాబాద్

షాబాద్ మండలం లింగ రెడ్డి గూడ గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా నేడు శ్రీ మల్లిఖర్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్.దాని తర్వాత ఎమ్ స్ గార్డెన్ లో హైదరాబాద్ పత్రిక సంఘం ఆధ్వర్యంలో నిర్వచించిన కీర్తి శేషులు ఆంధ్రప్రభ



రిపోర్టర్ రాములు సంస్మరణ సభ లో పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించి పుష్పాంజలి ఘటించారు . వారి చేసిన సేవలు గుర్తు చేశారు. ఎల్లవేళల వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇస్తూ కొంత ఆర్థిక సహాయం అందించారు. ఇట్టి కార్యక్రమాలలో వీరితో పాటుగా పాల్గొన్న, జిల్లా చైర్మన్ మధుసూదన్ రెడ్డి , టీ పి సి సి కార్యదర్శులు రామ్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, చెన్నయ్య, హోప్ ఫౌండేషన్ కొండ విజయ్, సీనియర్ రిపోర్టర్లు, టీయుడబ్లు జిల్లా అధ్యక్షుడు సలీం,



కార్యదర్శి యాదయ్య, స్థానిక రిపోర్టర్లు రామచంద్రయ్య, రమేష్, రఘు, శ్రీనివాస్, షాబాద్ సర్పంచ్ అశోక్ , ఉప సర్పంచ్ రాహుల్ సెట్ సర్పంచ్ నర్సింలు , మండల అధ్యకులు చంద్ర శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరామ్ రెడ్డి , బందయ్య , బాలరాజు , మద్దూరి మల్లేష్ , విష్ణు వర్ధన్ రెడ్డి , అన్ని మండలాల రిపోర్టర్ లు , చేవెళ్ళ అసెంబ్లీ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట రెడ్డి , మాజీ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాల కృష్ణ రెడ్డి, ఆలయ నిర్వాహకులు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

చొప్పదండి, ఫిబ్రవరి 17 (జనసముద్రం న్యూస్):

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కెసిఆర్ జన్మదిన వేడుకలను చొప్పదండి పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షుడు బత్తిని సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై అహర్నిశలు కృషి చేసి చావుకి ఎదురెల్లి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ జాతివిత కెసిఆర్



అని కొనియాడారు. సాధించిన తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దే క్రమంలో ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో శిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి

మాజీ సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి మాజీ కౌన్సిలర్లు కొత్తూరు మహేష్ మాడూరి శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి మాచర్ల సౌజన్య వినయ్ కుమార్ నాయకులు నలుమాచు రామకృష్ణ గొల్లపల్లి శ్రావణ్ కుమార్ మంద నరసయ్య మహమ్మద్ అజ్జు కోమల రాజేశం జహీర్ సిపల్లి గంగయ్య లోక రాజేశ్వర్ రెడ్డి బైరి కన్నయ్య బిసవేని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లిలో తెలంగాణ మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 18

కూకట్పల్లి నియోజకవర్గం లో చంద్రశేఖర్ రావు 72వ జన్మదినోత్సవం సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరాం కృష్ణారావు మాట్లాడుతూ… "తెలంగాణ రాష్ట్రం సాధ్యమయ్యేలా ఉద్యమాన్ని ముందుండి నడిపించిన మహానేత కెసిఆర్. రాష్ట్ర



అభివృద్ధి, సంక్షేమం కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలు ప్రతి వర్గానికీ మేలు చేశాయి. ముఖ్యంగా మహిళల సంక్షేమం కోసం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు అమలు చేసి వేలాది పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించారు. మహిళల సాధికారత కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి అని పేర్కొన్నారు. అలాగే కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మదీనాగూడ రవి యాదవ్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసారు.

ఈ కార్యక్రమాన్ని బి ఆర్ ఎస్ నాయకులు, మహిళ నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుంది

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 18

కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ బండి రమేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 250 కుట్టుమిషన్లను ఆయన మంగళవారం మూసాపేట రాయల్ ఫంక్షన్ హాల్ లో స్థానిక నాయకులతో కలిసి మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి అభివృద్ధి ఫలాలు అందేలా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారతను దృష్టిలో పెట్టుకొని వారికోసం ప్రత్యేక పథకాలను



ప్రవేశపెడుతుందన్నారు. జనాభాలో సగమైన మహిళలు ఆర్థికంగా బలపడితే సమాజం అభివృద్ధి చెందినట్లేనని రమేష్ అన్నారు ఇదే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వశీ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి లబ్ధిదారుడు వాటిని సద్వినియోగపరుచుకుని వేగంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అద్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎంఎ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు ,సేవ్ దళ్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుంది

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 18

కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ బండి రమేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 250 కుట్టుమిషన్లను ఆయన మంగళవారం మూసాపేట రాయల్ ఫంక్షన్ హాల్ లో స్థానిక నాయకులతో కలిసి మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి అభివృద్ధి ఫలాలు అందేలా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారతను దృష్టిలో పెట్టుకొని వారికోసం ప్రత్యేక పథకాలను





ప్రవేశపెడుతుందన్నారు. జనాభాలో సగమైన మహిళలు ఆర్థికంగా బలపడితే సమాజం అభివృద్ధి చెందినట్లేనని రమేష్ అన్నారు ఇదే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వశీ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి లబ్ధిదారుడు వాటిని సద్వినియోగపరుచుకుని వేగంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అద్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎంఎ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు ,సేవ్ దళ్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## కోర్టు ధిక్కరణ కేసులో మెదక్ కలెక్టర్‌కు జైలు శిక్ష

హైదరాబాద్: కోర్టు ధిక్కరణ కేసులో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌కు జైలుశిక్ష పడింది. ఉద్దేశపూర్వకంగా కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారని పేర్కొంటూ ఆయనకు హైకోర్టు



ఆరు నెలల జైలుశిక్ష, రూ.2 వేల జరిమానా విధించింది. అనంతరం తీర్పు అమలును నాలుగు వారాలపాటు నిలిపివేసింది. అప్పీలు చేసుకునేందుకు కలెక్టర్‌కు నాలుగు వారాల గడువు ఇచ్చింది. ఓ భూవివాదం కేసులో గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను కలెక్టర్ పట్టించుకోలేదని ఆరోపిస్తూ మెదక్ జిల్లా బోనాల్ గ్రామానికి చెందిన లక్ష్మి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది.

## జెఈఈ 2026 ఫలితాలలో సివోఇ అలుగునూర్ విద్యార్థుల అద్భుత ప్రతిభ

### అడ్వాన్స్ కు అర్హత సాదించిన విద్యార్థులను అభినందించిన జోనల్ అదికారి ప్రత్యుష

కరీంనగర్(జనసముద్రం న్యూస్):

అల్ ఇండియా జెఈఈ 2026 మెయిన్స్ సేషన్-× ఫలితాలలో అల్గునూర్ సాంఘీక సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాల (సివొఇ) సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ విద్యార్థినులు అద్భుత ప్రతిభను కనబరిచారు.

యస్.నందిని -90.88 పర్సంటైల్, పి.సాహితి 88.63 పర్సంటైల్. కె.అభినవ -85.40 పర్సంటైల్, కె.నందిని -82.02 పర్సంటైల్, బి.నితీష-80.32 పర్సంటైల్ ను సాదించారు. మొత్తం 39 విద్యార్థులకు గాను 16 మంది విద్యార్థినులు జెఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాదించడం జరింది. మాథ్స్ 98.71. ఫిజిక్స్ లో 83.35, కెమిస్ట్రీలో 94-80 పర్సంటైల్ గా




స్కోర్ సాదించినారు. మిగిలిన విద్యార్థులు 60 పర్సంటైల్ పైగా సాదించడం జర్గింది.

ఈ సందర్భంగా జోనల్ అఅధికారి ప్రిన్సిపల్ ప్రత్యుష గారు, వైస్ ప్రిన్సిపల్ మాదవి కళాశాల విద్యార్థినులను, అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు.

## సిబ్బంది ఐదుగురు,విధులకు వచ్చేది మాత్రం ఒక్కరే?

-డిండి మత్స్యశాఖ కార్యాలయంపై అధికారుల నిర్లక్ష్యం.

-ఎఫ్డిఓ అండదండలతో సిబ్బంది ఆడిందే ఆట,పాడిందే పాట.

-ప్రభుత్వ పథకాలు,సర్టిఫికెట్లు, ఇతర పరిపాలన పనులపై ఇబ్బందులు ఎదుర్కొంటున్న మత్యకారులు.

-విధులకు హాజరు కాని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-కార్యాలయం,సిబ్బంది సక్రమంగా పనిచేసేలా తక్షణమే చర్యలు చేపట్టాలి:- డిండి 11వ వార్డు మెంబర్,మత్స్యకారుడు అమృత్ ముదిరాజ్ డిమాండ్.

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 17: డిండి :-

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని డిండి ప్రాజెక్టు పరిధిలో మత్స్య శాఖ కార్యాలయంలో ఐదుగురు సిబ్బంది ఉన్నప్పటికీ,ప్రస్తుతం ఒక్కరే విధులకు హాజరవడం చాలా బాధాకరమని డిండి 11వ వార్డు సభ్యుడు అమృత్ ముదిరాజ్ మంగళవారం



ప్రకటనలో మండిపడ్డారు.

సిబ్బంది విధులకు రాకపోవడం వల్ల మత్స్యకారులకు అందాల్సిన ప్రభుత్వ సేవలు,పథకాల అమలు, సర్టిఫికెట్లు,ఇతర పరిపాలనా పనులు మత్స్యకారులకు ఆలస్యం అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కార్యాలయంలో సిబ్బంది, అధికారులు అందుబాటులో లేక మత్స్యకారులు కార్యాలయం చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ఎఫ్డిఓ అండదండలతో సిబ్బంది ఆడిందే ఆట,పాడిందే పాట అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విధులకు హాజరు కాకుండా నిర్లక్ష్యం చేస్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని,కార్యాలయం సక్రమంగా పనిచేసేలా తక్షణ చర్యలు చేపట్టాలని అమృత్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.

## మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సదస్సు.






జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 17.2026:

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల హిస్టరీ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు ను నిర్వహించారు. ఐ సి ఎస్ ఎస్ ఆర్ ఆర్థిక సహకారం తో డిపార్ట్మెంట్ ఆఫ్ హిస్టరీ విభాగం ఏర్పాటుచేసిన "ఐరన్ మెన్స్ విజనరీ లీడర్షిప్, లిబరేషన్ ఆఫ్ హైదరాబాద్ రెండు రోజుల జాతీయ సదస్సు తేదీ 17-02-2026 నుండి 18-02-2026 వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల సెమినార్ హాల్ నందు ప్రారంభించారు.ఈ సెమినార్ కు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ అడపా సత్యనారాయణ ఉస్మానియా యూనివర్సిటీ, ప్రొఫెసర్ దయాకర్ రావు కాకతీయ యూనివర్సిటీ పాల్గొన్నారు . ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ప్రొఫెసర్ జయ కిషన్ , ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సెమినార్ యొక్క ముఖ్య ఉద్దేశం సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆలోచనలు మరియు సంస్థానాల ఏకీకృతం గురించి వివరించడం జరిగింది. విచ్చేసిన ముఖ్య అతిధులు స్వాతంత్ర ఉద్యమం మరియు తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో విలీనం అయ్యే అంశాల గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఈ సెమినార్కు విచ్చేసిన వివిధ కళాశాలల అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్ మరియు విద్యార్థిని విద్యార్థులు సెమినార్లో వారి యొక్క పరిశోధన పత్రాలు సమర్పించడం జరిగింది. ఈ సెమినార్ యొక్క ప్రాముఖ్యతను మరియు సెమినార్ యొక్క అంశాల గురించి కోఆర్డినేటర్ డాక్టర్ కే రాజయ్య , డిపార్ట్మెంట్ అఫ్ హిస్టరీ వారు సవివరంగా తెలపడం జరిగింది.


ఈ సెమినార్ యందు వివిధ కళాశాలల ప్రిన్సిపాల్, మంచిర్యాల డిగ్రీ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## శభాష్ యాదన్న-సీఎం రేవంత్ రెడ్డి

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 17 చేవెళ్ల

శభాష్ యాదన్న అంటూ చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్యను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని చేవెళ్ల, శంకర్ పల్లి, మొయినాబాద్ మునిసిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను చైర్ పర్సన్లు గా ఎన్నుకోవడం పట్ల ప్రత్యేకంగా ఎమ్మెల్యే యాదయ్య గారిని ప్రత్యేకంగా అభినందించి మూడు మున్సిపాలిటీలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కాల యాదయ్య తెలిపారు




# నేనూ వాళ్ల బాటలోనే...!

సుహాస్ - శివానీ నాగారం జంటగా నటించిన 'హే భగవాన్' చిత్రం పేరు మార్చుకుంది. సెన్సార్ బోర్డు సూచనల మేరకు ఈ టైటిల్‌ని 'హే బల్‌వంత్'గా మార్చినట్లు చిత్ర బృందం ప్రకటించింది. గోపీ అచ్చర తెరకెక్కించిన ఈ సినిమా ఈనెల 20న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకుంది కథానాయిక శివానీ నాగారం.

"అంబాజీ పేట మ్యారేజి బ్యాండు' తర్వాత సుహాస్‌తో నాకిది రెండో సినిమా. అందులో కథతో పాటు నా పాత్ర చాలా గాఢతతో నిండి ఉంటుంది. కానీ, ఈ సినిమా ఆద్యంతం వినోదాత్మకంగానే ఉంటుంది. నా పాత్ర అమాయకంగా కనిపిస్తూనే అందర్నీ నవ్విస్తుంటుంది. నేనెంతో ఎంజాయ్ చేస్తూ చేసిన పాత్రిది. ఇందులోని తండ్రీ - కొడుకుల అనుబంధం అందరి మనసుల్ని హత్తుకుంటుంది. విరామ సన్నివేశాలు ప్రతి ఒక్కర్నీ ఆశ్చర్యపరిచేలా ఉంటాయి. సుహాస్ నాకు మంచి మిత్రుడు. ఈ సినిమాలో మా ఇద్దరి మధ్య వచ్చే సన్నివేశాల్ని ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారు. అలాగే సుహాస్ - సుదర్శన్‌ల ట్రాక్‌తో పాటు వెన్నెల కిశోర్ పాత్ర కూడా చాలా నవ్విస్తుంది. దీంట్లో నరేశ్ చేసే ఫ్యామిలీ బిజినెస్ ఏంటన్నది తెరపై చూసి తెలుసుకోవాల్సిందే. దీనితో హ్యాట్రిక్ కొడతాననే నమ్మకముంది".

"నేను నటిని అవ్వాలని ఎప్పుడూ అనుకోలేదు. కానీ, ఇంట్లో వాళ్ల ప్రోత్సాహంతో ఇక్కడికి రావడం.. లక్కీగా ఆరంభంలోనే మంచి సినిమాలు పడటం.. నాకు చక్కటి గుర్తింపు తెచ్చిపెట్టింది. నా దృష్టిలో సినిమా అంటే సినిమానే. కథ, పాత్ర నచ్చితేనే ఏదైనా ఒప్పుకుంటా. ఎందుకంటే నేను ఎలాంటి నేపథ్యం లేకుండా ఇక్కడి దాకా వచ్చా. ప్రేక్షకులిచ్చిన ఆ గుర్తింపును నిలుపుకోవడమే నాకు ముఖ్యం. నాకు వంద సినిమాలు చేయాలని లేదు. చేసినవి అయిదు చిత్రాలైనా మంచి కథలతోనే చేస్తాను. నాకు కథ నచ్చిందంటే కాంబినేషన్‌తో సంబంధం లేకుండా సినిమా ఒప్పుకుంటా".



"ప్రస్తుతం నటులతో పాటు రచయితలు, దర్శకులు ఎక్కువయ్యారు. తెలుగమ్మాయిలకు ఎక్కువ అవకాశాలు వస్తున్నాయి. ఇప్పుడు ప్రేక్షకులు చిన్న - పెద్ద సినిమాలని తేడాలు చూపించట్లేదు. కంటెంట్ బాగుందంటే చిన్న చిత్రాల్ని కూడా పెద్ద సినిమాలు చేసేస్తున్నారు. కెరీర్ ఆరంభంలో చాలా మంది నాతో వెంట వెంటనే సినిమాలు చేయకపోతే కనిపించకుండా పోతావని సలహాలిచ్చారు. కానీ, నేను సినిమాల పరంగా ఆచితూచే అడుగులేస్తున్నా. 'ఈ అమ్మాయి ఎప్పుడూ మంచి సినిమాలే చేస్తుంది' అనే మాట అందరి నోట వినాలని ఉంది. సాయిపల్లవి, నిత్యామేనన్ లాంటి వాళ్లంతా సెలక్టివ్‌గానే సినిమాలు చేస్తున్నారు. నేనూ వాళ్ల బాటలోనే ముందుకెళ్తా".

"నటిగా నాకు అన్ని రకాల జానర్లు చేయాలని ఉంది. రొమాంటిక్ కామెడీ చిత్రాల్ని ఎక్కువ ఇష్టపడతా. నేను నటించిన సినిమాలు ఓటీటీలోకి రావడం వల్ల అన్ని భాషల నుంచి ఆఫర్లు వస్తున్నాయి. ప్రస్తుతం తమిళంలో రెండు సినిమాలు.. తెలుగులో రెండు చిత్రాలు చర్చల దశలో ఉన్నాయి. త్వరలోనే ఆ చిత్ర వివరాల్ని అధికారికంగా వెల్లడిస్తా".

# 'జై హనుమాన్' సన్నాహాలు

'హను-మాన్' సినిమాతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు ప్రశాంత్ వర్మ. ఇప్పుడాయన ఈ చిత్రానికి కొనసాగింపుగా 'జై హనుమాన్'ను పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. రిషబ్ శెట్టి టైటిల్ పాత్ర పోషిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించనున్న సంగతి తెలిసిందే. ఇది వచ్చే వారం హంపీలో లాంఛనంగా ప్రారంభం కానుందని సమాచారం. దీనికి ఈనెల 22వ తేదీని ముహూర్తంగా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. రామాయణంతో ముడిపడిన ఈ మైథలాజికల్ యాక్షన్ చిత్రం కోసం ప్రశాంత్ ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రీ విజువలైజేషన్ పనులు పూర్తయినట్లు ప్రచారం జరుగుతోంది. సినిమా ప్రారంభం రోజునే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించే అవకాశముంది.



## అల్లు అర్జున్‌ను కలవాలంటే 42 రూల్స్..

# క్షమాపణలు చెప్పిన కావేరి



స్టార్ హీరో అల్లు అర్జున్‌ను ను కలవాలంటే 42 నిబంధనలు తప్పకుండా పాటించాలంటూ బ్రాండ్ స్ట్రాటజిస్ట్ కావేరి బరూవా చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా ఆమె క్షమాపణలు చెప్పారు. తన వ్యాఖ్యలు తప్పుగా బయటకు వెళ్లాయని అన్నారు. తనవల్ల సదరు కథానాయకుడు గౌరవానికి భంగం వాటిల్లి ఉంటే అందుకు విచారిస్తున్నట్లు తెలిపారు. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు తెలియజేస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. "గత కొన్ని రోజులుగా నా పాడ్‌కాస్ట్‌కు సంబంధించిన ఓ వీడియో సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అవుతోంది. ఆ పాడ్‌కాస్ట్‌లో నేను కొన్ని ప్రకటనలు చేశా. అల్లు అర్జున్‌ను కలిసినప్పుడు చేయాల్సినవి.. చేయకూడనివి అంటూ 42 నిబంధనలు ఉంటాయని అన్నాను. ఇలా ప్రకటించడం సరైనది కాదని మరోసారి స్పష్టం చేస్తున్నా. నిబంధనలకు సంబంధించి ఎలాంటి ధ్రువీకరించని పత్రాలు లేకుండా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదు. అల్లు అర్జున్ లేదా ఆయనకు సంబంధించి '42 నిబంధనల' పత్రమేమీ లేదు. పాడ్‌కాస్ట్‌లో నా మాటలు అలా దొర్లిపోయాయి. అవి వాస్తవం కాదని గుర్తించాలి. ఇలా మాట్లాడటం వల్ల సదరు కథానాయకుడి గౌరవ, ప్రతిష్ఠకు భంగం వాటిల్లినట్లు తెలిసింది. అందుకే నా వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నా. నా వల్ల కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నా" అని కావేరి బరూవా ప్రకటించారు.

పాడ్‌కాస్ట్ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..

"నటీనటుల విషయంలో ఒక్కొక్కరికీ ఒక్కోవిధమైన వ్యక్తిత్వం ఉంటుంది. అల్లు అర్జున్‌తో మరో రకమైన అనుభవం నేను ఎదుర్కొన్నా. ఆయనతో ఒక యాడ్ షూట్ చేశాం. దక్షిణాది నటులను కలిసే విషయంలో ఒక పద్ధతి ఉంటుంది. వాళ్ల పరివారం ఎక్కువ. అల్లు అర్జున్‌ను కలవడానికి ముందు ఏం చేయాలి? ఏం చేయకూడదు లాంటి 42 నిబంధనలు ఉంటాయి. ఈ విషయంలో మేనేజర్లు చాలా కఠినంగా ఉంటారు. హీరోకు షేక్‌హ్యాండ్ ఇవ్వొద్దు. తగిన దూరం పాటించాలి. హీరో సెట్‌లో ఉండగా ఫోన్ వినియోగించకూడదు" అంటూ కావేరి బరూవా అభిప్రాయం వ్యక్తంచేశారు.

# ఏఐ.. నిశ్శబ్దంగా సినిమా భాషని తిరగరాస్తోంది

చిత్రపరిశ్రమలో తదుపరి పెద్ద విభజన.. ఏఐ(కృత్రిమ మేధ)ని స్వీకరించేవారికి, వ్యతిరేకించేవారికి మధ్య ఉండదని, ఆ సాధనాలతో మేధో సంపత్తిని నిర్మించేవారికి, వాటిని ఉపయోగించేవారికి మధ్య ఉంటుందని అంటున్నారు హీరో రానా. తాజాగా



ఆయన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో పాల్గొన్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ సమ్మిట్‌లో తొలి రోజు "ఏఐ వర్సెస్ క్రియేటివిటీ: స్కిల్లింగ్ ఫర్ ఇన్నోవేషన్ ఇన్ ది ఇంటెలిజెంట్ ఎకానమీ" అనే సెషన్‌లో భాగమైన రానా కృత్రిమ మేధ సినిమాలపై చూపుతున్న ప్రభావం గురించి మాట్లాడారు. "నిశ్శబ్దంగా సినిమా భాషను తిరగరాస్తోంది కృత్రిమ మేధ. గతంలో ఒక షాట్ పూర్తి చేయడానికి 3 నుంచి 5 రోజులు పట్టేది. కానీ ఇప్పుడు అది కేవలం రెండు నుంచి మూడు గంటలకు తగ్గింది. అంతేకాకుండా ఒక చిత్రనిర్మాత షూటింగ్ ప్రారంభం కాకముందే తన సినిమాను చూడవచ్చు. ఇది నటుల స్థానాన్ని కూడా భర్తీ చేయగలదు. కానీ కథ చెప్పడం, సందర్భాన్ని అర్థం చేసుకోవడం లాంటి కొన్ని ప్రధాన నైపుణ్యాలను ఏఐతో భర్తీ చేయలేమ"ని అన్నారు.

# కథ ఇంకా పూర్తి కాలేదు

ఒకప్పుడు తన అకౌంట్‌లో రూ.50వేలు చూడటం ఓ కల అని విశ్వక్ సేన్ (ఎఅంప్త్రఘ్ఘుని నావఅ) అన్నారు. 'హిట్' సినిమాకు అడ్వాన్స్ బ్యాంక్‌లో పడే వరకూ తన అకౌంట్‌లో అంత డబ్బు ఎప్పుడూ చూడలేదని గుర్తుచేసుకున్నారు. తాజాగా ఓ చిట్‌చాట్‌లో పాల్గొన్న ఆయన కెరీర్ ప్రారంభ రోజుల గురించి పంచుకున్నారు. "మా నాన్న కరాటే నేర్పించేవారు. దానివల్ల డబ్బులు రావడం లేదని కన్‌స్ట్రక్షన్ ఫీల్డ్‌లోకి వచ్చారు. నేను పుట్టినప్పుడు మాకు సొంత ఇల్లు కూడా లేదు. పెద్ద చదువులు చదవాలంటే డబ్బులు ఎక్కువవుతాయని డిగ్రీలో చేరాను. నా అకౌంట్‌లో రూ.లక్ష చూస్తే చాలు అనుకున్నాను. 'ఫలక్‌నుమా దాస్' రిలీజ్ అయిన తర్వాతనే మొదటిసారి నా అకౌంట్‌లో అంత డబ్బు చూశాను. అంతకు రెండు రోజుల ముందు 'హిట్' సినిమాకు అడ్వాన్స్ ఇచ్చినప్పుడు బ్యాంక్ ఖాతాలో రూ.50వేలు చూసి ఆనందించాను"."నేను ఏ విషయాన్ని అయినా ముక్కుసూటిగా చెబుతాను. దానివల్ల కొన్నింటిని కోల్పోయాను. కానీ, కొన్ని విషయాల్లో గర్వంగా ఉన్నా. ఇంట్లో, బయట.. ఎక్కడైనా ఒకేలా ఉంటాను. చిన్నప్పటినుంచి ఎలా ఉన్నానో, ఇప్పుడు కూడా అలానే ఉన్నా. ఇండస్ట్రీకి వచ్చాను కదా.. అని సడన్‌గా బుద్ధుడిలా మారిపోలేను. నా దృష్టిలో ఒక్కసారి వ్యక్తిత్వాన్ని కోల్పోతే మనిషి బతికి ఉన్నా వృథానే. అందుకే దాన్ని వదులుకోను. క్యారెక్టర్‌ని కోల్పోతే మనపై మనకే గౌరవం పోతుంది. ఇలాఉంటే ఇండస్ట్రీలో రాణించలేనని చాలామంది భయపెట్టారు. 'కొన్ని రోజుల్లోనే వెళ్లిపోతావు', 'ఉండనివ్వరు నిన్ను' అని అన్నారు. మన సినిమాలే మన గురించి మాట్లాడతాయని నమ్ముతాను. సినిమా హిట్ అయితే అందులో హీరో ఎవరు అని కూడా చూడకుండా థియేటర్‌కు వస్తారు. అలాగే కథ బాగోకపోతే హీరో మనవాడే కదా అని అనుకొని సినిమాను ఎవరూ హిట్ చేయరు" అని అన్నారు.




'దల్దాల్' సిరీస్‌లో డీసీపీ రీటా ఫెరీరా పాత్రలో కనిపించి నిందితుల్ని పరుగులు పెట్టించింది బాలీవుడ్ కథానాయిక భూమి పెడ్నేకర్. అమ్రిత్ రాజ్ గుప్తా దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌కు సురేశ్ త్రివేణి సృష్టికర్త. ఇటీవలే విడుదలై ప్రేక్షకుల్ని అలరించిందీ సిరీస్. ఇప్పుడీ క్రైమ్ థ్రిల్లర్‌కు సీక్వెల్‌గా సీజన్ 2ను తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సురేశ్ త్రివేణి 'దల్దాల్ 2' గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకున్నారు. "మేము సీజన్ 2కు సిద్ధంగా ఉన్నాం. రచయితలు ఈ సిరీస్ కోసం మూడేళ్లుగా పనిచేస్తున్నారు. వారు కూడా ముందుకు రావడానికి ఆసక్తిగా ఉన్నారు. ఇందులో హత్యకు సంబంధించిన రహస్యాన్ని డీసీపీ రీటా ఫెరీరా ఛేధించవచ్చు. కానీ అసలు కథ ఇంకా పూర్తి కాలేదు. మొదటి భాగానికి వచ్చిన అన్ని అభిప్రాయాల్ని పరిగణనలోకి తీసుకుంటున్నాం. త్వరలోనే సరైన నిర్ణయం తీసుకొని అధికారికంగా వెల్లడిస్తాం" అని తెలిపారు.

# కథ ఇంకా పూర్తి కాలేదు

'దల్దాల్' సిరీస్‌లో డీసీపీ రీటా ఫెరీరా పాత్రలో కనిపించి నిందితుల్ని పరుగులు పెట్టించింది బాలీవుడ్ కథానాయిక భూమి పెడ్నేకర్. అమ్రిత్ రాజ్ గుప్తా దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌కు సురేశ్ త్రివేణి సృష్టికర్త. ఇటీవలే విడుదలై ప్రేక్షకుల్ని అలరించిందీ సిరీస్. ఇప్పుడీ క్రైమ్ థ్రిల్లర్‌కు సీక్వెల్‌గా సీజన్ 2ను తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సురేశ్ త్రివేణి 'దల్దాల్ 2' గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకున్నారు. "మేము సీజన్ 2కు సిద్ధంగా ఉన్నాం. రచయితలు ఈ సిరీస్ కోసం మూడేళ్లుగా పనిచేస్తున్నారు. వారు కూడా ముందుకు రావడానికి ఆసక్తిగా ఉన్నారు. ఇందులో హత్యకు సంబంధించిన రహస్యాన్ని డీసీపీ రీటా ఫెరీరా ఛేధించవచ్చు. కానీ అసలు కథ ఇంకా పూర్తి కాలేదు. మొదటి భా?గానికి వచ్చిన అన్ని అభిప్రాయాల్ని పరిగణనలోకి తీసుకుంటున్నాం. త్వరలోనే సరైన నిర్ణయం తీసుకొని అధికారికంగా వెల్లడిస్తాం" అని తెలిపారు.



## బత్తుల అంకమరావు ఆధ్వర్యంలో పట్లవీడు పంచాయతీ లో వెలుగు జిలుగులు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, ఫిబ్రవరి 17;**
కూటమి ప్రభుత్వం అభివృద్ధి లో భాగంగా వెల్దుర్తి మండలం లోని పట్లవీడు పంచాయతీ (యర్రబాలెం, శివలింగాపురం) లో టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల అంకమరావు ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా కరెంట్ స్తంభాలకు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయటం జరుగుతుంది. దీంతో రాత్రి పూట ఆయా గ్రామాల్లో వెలుగు జిలుగులు కన్పించనున్నాయి. ఇది కూటమి ప్రభుత్వం యొక్క అభివృద్ధి కి నిదర్శనం అని పట్లవీడు, యర్రబాలెం,శివలింగాపురం గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం..!!

**- రైల్వే కోడూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఆర్, ఆర్, సి& ఎన్, ఎస్, ఎస్ & ఎస్, ఏ, ఎస్, ఏ ఆధ్వర్యంలో టాబ్లెట్లు పంపిణీ..! రోడ్డు ప్రమాదాల జాగ్రత్తలు మరియు నివారణకు విద్యార్థులు తీసుకోవాల్సి జాగ్రత్తలు సూచనలు ఇచ్చిన ప్రిన్సిపాల్..!!**



**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ ఫిబ్రవరి 17 జనసముద్రం న్యూస్**
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని రైల్వే కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ఆర్.ఆర్.సి ,యన్.ఎస్.ఎస్ మరియు ఎస్. ఏ . ఎస్.ఏ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం.భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అల్బెండజోలు టాబ్లెట్లు పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం చాలా మంచి ఉద్దేశంతో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ టాబ్లెట్ లను పంపిణీ చేస్తుంది. ఆరోగ్యాంధ్ర కోరకు రాష్ట్ర ప్రభుత్వ నిరంతరం కృషి చేస్తుందన్నారు. మరియు జాతీయ రోడ్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు రోడ్ ప్రమాదాల నివారణ కు విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసి యువత జాగ్రత్తగా ఉండి రోడ్ ప్రమాదాలను నివారించాలని తెలిపారు.తర్వాత కె.బుడగుంట పల్లె లోని ప్రజలకు హెల్మెట్ అవసరాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జీ.రమేష్ కళాశాలయన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ దాసరి మోషే కళాశాల ఆర్.ఆర్.సి. కో ఆర్డినేటర్ డాక్టర్ ఈ.ప్రేమలత కళాశాల ఎస్. ఏ ఎస్. ఏ కో ఆర్డినేటర్ శ్రీ డి.వెంకటేశ్వర్లు కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో విద్యుత్ శాఖ లైన్ మెన్ చిన్నమృతి



**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 17**
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఓబులవారిపల్లి మండల కేంద్రం టౌన్ లైన్ మెన్ గా పనిచేస్తున్న లైన్ మెన్ చిన్న 50 సంవత్సరాలు ద్విచక్ర వాహనంలో ఉద్యోగ విధులలో భాగంగా జాతీయ ప్రధాన రహదారిలో హోటల్ లో భోజనం చేసి ద్విచక్ర వాహనంలో వెలుతూ ఉండగా రెడ్డిపల్లి పెట్రోల్ బంకు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మరణించినట్లు స్థానికులు తెలియజేశారు వివరాలు తెలియాల్సి ఉంది... సొంత గ్రామం పుల్లంపేట మండలం రామక్కపల్లి గా గుర్తించారు.

## ట్రై సైకిళ్లు,ఆరు డస్ట్,బిన్లు పంపిణీకార్యక్రమం,ఎమ్.పి. డివో కార్యాలయం,కొయ్యురు

**ముఖ్యతిదిగా, పాల్గొన్నా మాజీ జి. సి సి చైర్మన్, ఎమ్. వి. వి. ప్రసాద్**



**జిల్లా ఇంచార్జి,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 17**
పాడేరు నియోజకవర్గం కొయ్యూరు మండలం కొయ్యూరు యం పి డి ఓ కార్యాలయంలో 33 పంచాయతీ లకు ట్రై సైకిళ్లు, 6 డస్ట్ బిన్ లు ను పంపిణీ కార్యక్రమం యం పి డి ఓ ఆధ్వర్యంలో, ముఖ్య అతిథిగా జి సి సి మాజీ చైర్మన్ శ్రీ లియం వి వి ప్రసాద్ హాజరై ,యం పి పి బడుగు రమేష్ బాబు తో కలిసి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు ఫ్లెక్సీ ఏర్పాటుచేసిన వన్ టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాసరావు.




**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి.17.**
కృష్ణా జిల్లా పోలీస్ శాఖ ఆదేశాల మేరకు, గుడివాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏ.ఎన్.ఆర్. కాలేజ్ సమీపంలో రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా గుడివాడ టౌన్ సిఐ శ్రీ కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన ఫ్లెక్సీ ఏర్పాటు చేయబడింది.
ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించేందుకు ఈ ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జరిగింది. వాహనదారులు వేగ పరిమితులు పాటించడం, హెల్మెట్ మరియు సీటుబెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచనలు ఇవ్వబడినవి.
ప్రజలు తమ భద్రత కోసం ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, అప్రమత్తంగా వాహనాలు నడపాలని గుడివాడ టౌన్ సిఐ శ్రీ కొండపల్లి శ్రీనివాస్ సూచించారు.

## సోషల్ మీడియా సభ్యుడి తండ్రిని పరామర్శించిన ఉడుముల. దంపతులు.



**పుల్లల చెరువు,ఫిబ్రవరి18 జన సముద్రం న్యూస్.**
పుల్లల చెరువు మండల వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా సభ్యులు లింగంగుంట్ల.భాస్కర్ తండ్రి రోడ్డు ప్రమాదానికి గురై గుంటూరు లోని లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.
ఈ విషయం తెలుసుకున్న ఎఎంసి మాజీ చైర్మన్ ఉడుముల.శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిఉడుముల.అరుణారెడ్డి దంపతులు వైద్యశాలలో చికిత్స పొందుతున్న భాస్కర్ తండ్రిని పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు.వైద్య ఖర్చులకుగానుకుటుంబసభ్యులకుఉడుముల.దంపతులు 10 వేల రూపాయల రూపాయ ల ఆర్థిక సాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్సి సెల్ అధ్యక్షులు లింగంగుంట్ల.ప్రసాద్ పాల్గొన్నారు.

## వినుకొండ (వయా రేమిడిచర్ల, గండిగనుమల) నుండి మాచర్ల వెళ్ళే తారు రోడ్డు బాగు చేయండి : ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ రూబెన్ విజ్ఞప్తి





**జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 17 :**
పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలంలో రేమిడిచర్ల గ్రామం నుండి గండిగనుమల గ్రామం వరకు కనిపించే వినుకొండ నుండి మాచర్ల కు వెళ్లే ఆర్ & బి రోడ్డు అంతా గుంతల మయం. ఎవరైనా
అనారోగ్యానికి గురై అత్యవసర పరిస్థితి ఎదురైతే ఆసుపత్రికి వెళ్లే లోపు ఆ రోగికి సరైన సమయంలో సరైన వైద్యం అందే అవకాశం ఏమేరకు ఉంటుందో ఒక్కసారి ఆలోచించండి అని పల్నాడు జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ పులిమల రూబెన్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. రాజకీయ నాయకులు గాని, ప్రభుత్వ అధికారులు కానీ ఇటువంటి దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా వున్నారా అని అడుగుతున్నానని రూబెన్ అన్నారు.
గండిగనుమల గ్రామం నుండి దుర్గి వరకు మీరు చూస్తే అసలు ఈ రోడ్డు మన దేశంలోనే వుందా అన్నట్లుగా ఉంటుంది. ఈ రోడ్డు లో దగ్గర దగ్గర దాదాపు 2 కిలోమీటర్ల మేర మొత్తం రాళ్ళమయమే. ఈ స్థితి దాపురుంచి దాదాపు 15 సంవత్సరాల పై మాటే. ఈ రోడ్డుకి మంచి రోజులు ఎ ప్పుడొస్తాయి.. ఎందుకు ప్రజలంటే ఇంత నిర్లక్ష్యం.. ప్రజలే ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకుంటారు కానీ, ప్రభుత్వం ఆ ప్రజల కోసం పని చేయాలనుకోదు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు. ఈ మాట అందరూ చెపుతూనే వుంటారు. కానీ విద్య, వైద్యం, ఆరోగ్యం విషయాలకొస్తే అన్ని నీటిమీద తాటాకులే, ఎండమావులే. కాదనే వాళ్ళు ఉంటే నాతో వచ్చి చూడొచ్చు. నేను చూపిస్తాను.
ఈ విధమైన మాటలు, విశ్లేషణలు, వివరాలు కాకుండా ప్రజలకు శాశ్వతంగా మేలు జరిగే పనులు చెయ్యాలని, గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం, విద్య, వైద్యం లాంటి విధానాలను రూపొందించి రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు సరియైన, నిజమైన పరిష్కారం అందించాలనిపల్నాడుజిల్లా ప్రభుత్వ యంత్రాంగాన్ని కోరుతున్నాను.ప్రజల కోసం పని చేసే ప్రభుత్వాలను మాత్రమే ఏర్పాటు చేసుకోవడం ద్వారా పై సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆ దిశగా ఆలోచించాలని ప్రజలను కోరుతున్నాను అని ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమల రూబెన్ అన్నారు.

## ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గుడివాడ భీమేశ్వరాలయం ఈవో గోపాలరావు అభినందనలు.



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి.17.**
గుడివాడ నియోజకవర్గ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గుడివాడ భీమేశ్వరాలయం ఈవో గోపాలరావు అభినందనలు తెలియజేసిన గుడివాడ ప్రజానికం
గుడివాడ నియోజకవర్గం దేవస్థానాలలో ప్రత్యేకమైన బంటుమిల్లి రోడ్డులో ఉన్న భీమేశ్వర స్వామి దేవస్థానం ప్రజల అభినందనలు తెలిపారు మహాశివరాత్రి పర్వదినం రోజున ప్రజలకి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రజలు ఇటువంటి ఇబ్బంది పడకుండా ఈవో గోపాలరావు గుడి చైర్మన్ పట్టపు చిన్న కమిటీ మెంబర్స్ శివరాత్రి రోజున వారు చేసిన సేవలు అద్భుతం అని ప్రజలు కొనియాడారు శివరాత్రి రోజు తెల్లవారుజామున కాడ నుంచి భక్తుల పోటెత్తే సమయంలో భక్తులకి అసౌకర్యం కలగకుండా ఇటువంటి ఇబ్బంది లేకుండా శివ భక్తులకు ఇబ్బంది పడకుండా ఆ పరమశివుడి దర్శనం జరిగిందని ప్రతి ఒక్క భక్తుడు యాజమాన్యాన్ని అభినందించారు ఇందులో ఈవో గోపాలరావు ముందు నుంచే తగిన జాగ్రత్తలు తీసుకోవడం వలన గుడికి వచ్చే భక్తులు గొడవ లేకుండా ఆ పరమశివుడి దర్శనం అందించటం చాలా ఆనందదాయకమని భక్తులు ప్రశంసించారు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చెప్పినట్టు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలక్కుండా ఈవో
ముందుగా సూచించడం జరిగింది అందువలన ముందు జాగ్రత్త తీసుకొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఇబ్బంది పడకుండా దర్శనం జరిగింది ఇటీవలే ముక్కోటి ఏకాదశి రోజున కూడా పాటి మీద గల వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ముక్కోటి ఏకాదశి నాడు ఈవో గోపాలరావుప్రజలుఎటువంటి ఇబ్బంది కలగకుండా స్వామివారి దర్శనానికి ప్రజలందరికీ దర్శనం జరిగింది
ఇలా ముందు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండటం వల్ల దైవదర్శనం జరగటం వల్ల గుడివాడ ప్రజలందరూ అభిమాను తెలుపుతున్నారు

## నాణ్యత లేకుండా రోడ్డు నిర్మాణం అధికారుల జోక్యం కోరుతున్న గ్రామస్తులు

**జిల్లా ఇంచార్జి,**
**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.పీబ్రవరితేది 17**
అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం భూదరాళ్ల గ్రామపంచాయతీ పరిధిలో గరిమండ జంక్షన్ నుండి కొత్రపాడు వరకు జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ రోడ్డు నిర్మాణంలో కనీస నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.
రోడ్డు పనుల్లో నాణ్యత లేకపోవడం గురించి ప్రశ్నించగా,అక్కడి సిబ్బంది “ఎస్ ఐ తో చెప్పుకుంటావో,సి ఐ తో చెప్పుకుంటావో, కలెక్టర్ తో చెప్పుకుంటావో చెప్పుకో” అంటూ మాటలతో దాడి చేశారని స్థానికుడు రమణ తెలిపారు.మరియు రాకపోకలకు ఏమాత్రం అవకాశం లేకుండా ఇబ్బంది కలిగిస్తున్నారని, ఈ ఘటనతో గ్రామస్తుల్లో అసంతృప్తి నెలకొంది.రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని రోడ్డు నిర్మించాలని,నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే రోడ్డు త్వరగా దెబ్బతినే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొత్త రోడ్డు వేస్తున్నారని ఆనందం ఉన్నప్పటికీ,అది త్వరగా పాడైపోతుందేమో అన్న భయం వేధిస్తోందని పేర్కొన్నారు.కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే స్పందించిపనులను పరిశీలించి,నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కొత్రపాడు గ్రామస్తులు కోరుతున్నారు.అలాగే రోడ్డు పనులు కారణంగా చూపించి రాకపోకలకు కూడా తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారని గ్రామస్తులు వాపోయారు.



## రిషిక ప్రియను హత్య చేసిన మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలి..!!

## మాదరాజు గంగాధర్ ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు..!!






**తిరుపతి జిల్లా ఇన్చార్జ్ న్యూస్**
**ఫిబ్రవరి 19 ,జన సముద్రం న్యూస్**
అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణం నీరగట్టు వారి పల్లి కాట్లాటపల్లి రోడ్లు లో నివసించు చేనేత కార్మికులు గోపినాథ్ కుమార్తె రీషికప్రియ 7 సం,, 2 వ తరగతి..పై సభ్య సమాజం తలదించుకునే విధంగా కిడ్నాప్ అత్యాచారం అనంతరం హత్య చేసినటువంటి కులదీప్ ను వెంటనే కఠినంగా శిక్షించాలని డ్రగ్స్ కు గంజాయికి బానిసై జులాయిగా తిరుగుతూ రిషి ప్రియ ఇంటికి ఎదురుగా ఉన్నటువంటి వ్యక్తి గతంలోనే ఇతను ఒక మహిళను కొడవలితో నరికి మరో మహిళను రేప్ చేయడానికి ప్రయత్నం చేసి ఇద్దరు ముగ్గురు మహిళలను రేప్ చేసి వేధించడం జరిగిందని ఇతనపైన అనేకమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదు పట్టించుకోని ఉంటే మదనపల్లిలో ఈ సంఘటన జరిగేది కాదని.. పోలీసులు సమాజంలో రౌడీషీటర్లు సంఘవిద్రోహశక్తుల పట్ల మెతక వైఖరి అవలంబించడం వల్ల ఇలాంటి సంఘటనలు పునరావతమవుతున్నాయనిఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్ ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు సభ్య సమాజంలోమానవమృగాలుసమాజంలోనివసిస్తుండ డంవల్లఇలాంటిసంఘటనలు జరుగుతున్నాయని, వీటిపై పోలీసులకు సమాచారం తెలిసిన సంఘవిద్రోహులు పట్ల మానవ మృగాల పట్ల కఠినంగా వ్యవహరించాలని కోరారు రాష్ట్రములో ఇలాంటిసంఘటనలు యదేచ్ఛగా జరుగుతున్నాయని వీటి పైన ఇప్పటికైనా చట్టాలలో పెనుమార్పులు రావాల్సిన అవసరం ఉందని రిషిక ప్రియా మృతికి కారణమైన కులదీప్ లో ఎన్కౌంటర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు అభం శుభం తెలియని చిన్నారిని అతి కిరాతకంగా కిడ్నాప్ చేసి రేప్ చేసి హింసించి ఆపై హత్య చేసి తన ఇంట్లో ఉన్న డ్రమ్ములో దాసి ఉంచిన నిందితునిపై గతంలో చర్యలు తీసుకొని ఉంటే ఈరోజు ఈ సంఘటన మదనపల్లి ప్రజలు చవిచూసే వాళ్ళే కాదని ప్రశాంతంగా ఉన్న మదనపల్లి పట్టణం ఒక్కసారిగా ఉలిక్కిపడిందని ప్రస్తుత ప్రభుత్వం లో హోం మంత్రిగా ఉన్న మహిళ హోమ్ మినిస్టర్ అనిత వారు ఈ కేసును చాలెంజిగా తీసుకొని రిషిక కుటుంబానికి న్యాయం చేయాలని వారి డిమాండ్ చేశారు..

## రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల**
**రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 17,**
ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం, కన్నాపురం ఐటీడీఏ కార్యాలయానికి మంగళవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ వచ్చారు. ఈ సందర్భంగా ఏపీ స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పూల బొకే అందించి ఆమెకు స్వాగతం పలికారు. కార్యాలయంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ మహిళల సమస్యలు, సంక్షేమం, హక్కుల పరిరక్షణ గురించి సమవేశం నిర్వహించారు,
ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గంగమ్మ భక్తులకు ఉచిత మజ్జిగ మరియు వాటర్ పాకెట్స్ కొరకు రూ.10,116/- వితరణ



రాయచోటి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 17

లక్కిరెడ్డిపల్లి మండలం చౌటుపల్లి గ్రామం అనంతపురంలో అత్యంత వైభవంగా జరగబోయే శ్రీ అనంతపురం గంగమ్మ జాతరకు వచ్చేటటువంటి భక్తుల దాహార్తి తీర్చడం కోసం తన వంతు సహాయంగా రాయచోటి నందిని సైనిక్ & నవోదయ కోచింగ్ సెంటర్ గౌరవ సలహాదారుడు పగిడి కాల్వ రామయ్య మానవత అధ్వర్యంలో భక్తుల దాహార్థి కోసం మజ్జిగ పాకెట్ల కోసం 10,116 రూపాయల చెక్కు ను మానవతకన్వీనర్ బాలసుబ్రమణ్యం కి అందించారు ఈకార్యక్రమంలో చైర్మన్ బాలసుబ్రమణ్యం, కన్వీనర్ శివయ్య, వాల్మీకి ముదిరాజ్ సంఘం నాయకులు(డైరెక్టర్) విజయభాస్కర్, సర్పంచ్ కేశవయ్య, రామచంద్రయ్య, క్రిష్ణ మూగి శ్రీరాములు,మధుబాబు,మండ్ల రామాంజనేయులు, పూజారి రామచంద్ర మొదలగువారు పాల్గొని గంగమ్మ తల్లిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## కేసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రామకృష్ణా నాయక్



జనసముద్రంన్యూస్, పీఏపల్లి మండలం, నల్గొండ జిల్లా, ఫిబ్రవరి 17:

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన అపర భగీరథుడు, ఉద్యమ యోధుడు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా పీఏపల్లి మండలం బాలాజీనగర్ తండా కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మెఘావత్ రామకృష్ణ నాయక్ తన హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ కేసిఆర్ గురించి మాట్లాడుతూ.. సంకల్పమే ఆయన బలం అని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేయని పోరాటం లేదు! అని అన్నారు.

## కొయ్యూరులో కేజీబీవీ హై స్కూల్ విద్యార్థులకు డీవార్మింగ్ మాత్రల పంపిణీ.





జిల్లా ఇంచార్జి,కొయ్యూరు,జన సముద్రం న్యూస్.ఫిబ్రవరితేది17

అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలంలోని కేజీబీవీ హై స్కూల్ విద్యార్థులకు మంగళవారం డీవార్మింగ్ (క్రిమి నివారణ) మాత్రలను పంపిణీ చేశారు.విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మాత్రలు అందజేశారు.

ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ జి.డి.వి.ప్రసాద్ తో పాటు రాజేంద్రపాలెం ఆరోగ్య సిబ్బంది డాక్టర్ జగదీశ్ నాయక్,ఏ ఎన్ ఎమ్ రమణ కుమారి,హెల్త్ అసిస్టెంట్ కళ్యాణం హాజరై విద్యార్థులకు క్రిమి నివారణ ప్రాముఖ్యతను వివరించారు.పరిశుభ్రత పాటించడం,సమయానికి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.విద్యార్థుల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు అభినందనీయమని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.

## పొలిరెడ్డి సుబ్బారెడ్డి బోనాల విందో లో పాల్గొన్న కొండా భాస్కర్ రెడ్డి, యర్రగొల్ల రెడ్డెయ్య యాదవ్



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 17

లక్కిరెడ్డి పల్లె మండలం కస్తూరి రాజుగారిపల్లె నందు గంగమ్మ జాతర బోనాల సందర్భంగా మాజీ డీసీసీబీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి ఆస్వానం మేరకు విందుకు హాజరైన ఏపీఐఐసి డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి, అటవీ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్రగొల్ల రెడ్డెయ్య యాదవ్

ఈ కార్యక్రమం లో హాస్పిటల్ కమిటీ సభ్యులు వెంకట్రామ రాజు,జి మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజేంద్ర రెడ్డి బీసీ నాయకులు బాబు స్టూడియో విజయ భాస్కర్,పోలిరెడ్డి నాగిరెడ్డి,పోలిరెడ్డి అర్జున్ రెడ్డి గోర, పఠాన్ సాదుల్ల, రవి ఆచారి,గురుమూర్తి, మాజీ డీలర్ వెంకటేష్,పోలిరెడ్డి దేవప్రకాష్ రెడ్డి,జొన్న శ్రీనివాసులు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## రాచపల్లి జనార్ధన్ రెడ్డి విందు కార్యక్రమంలో పాల్గొన్న యనమల మదన్మోహన్





లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 17

లక్కిరెడ్డిపల్లి మండలం శ్రీ అనంతపురం గంగమ్మ జాతర సందర్భంగా....కస్తూరి రాజుగారి పల్లె లో

గంగమ్మకు బోనాలు పట్టిన టిడిపి నాయకులు రాచపల్లి జనార్ధన్‌రెడ్డి ఆహ్వానం మేరకు... విందు కార్యక్రమంలో పాల్గొని విందు ఆరగించిన టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మధ్యరేవుల సింగిల్ విండో అధ్యక్షుడు బత్తిన దేవేందర్ రెడ్డి, యాగంటి పాపయ్య, సిద్ధక వెంకటరామిరెడ్డి, క్లస్టర్ కన్వీనర్ శంఖావరపు జయరాం, గన్ మెన్ రాజు, కావలి ఆంజనేయులు తదితరులు ఉన్నారు

## గోకవరం మోడల్ మండలం లో కాషాయల తో డ్రోన్ తో పిచకారీ





గోకవరం. జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 18.

జిల్లా అధికారులు డిపిఎమ్, అడిషనల్ డిపిఎమ్ ఆదేశాలు మేరకు గోకవరం మండలం లో రబీ వ్యవసాయం సాగు చేస్తున్న వరి పంటలపై ఆశించే తెగ్గుళ్లను, పురుగులను అరికట్టడానికి డ్రోన్ సహాయంతో కషాయాలను పిచికారీ చేయిస్తున్నామని గోకవరం మండలం ఎమ్టి ఎల్ బసవన్న గౌడ్, ఎన్ఎఫ్ఎమ్టి దేవి తెలిపారు.

మండలం లోని రంపఎర్రంపాలెం యూనిట్లో గ్రామ నాయకులు, సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము సమక్షంలో, గ్రామంలో మంగళవారం సుమారు 35 ఎకరాలు వరి పండిస్తున్న రైతులు పప్పు రాఘవులు, గెంజి వీరబాబు, వానపల్లి అప్పారావు, సురపరెడ్డి రమణ, పంతం దొరబాబు, కసిరెడ్డి శ్రీను, కురువెళ్ల దొరబాబు,గుడిసె శేషయ్య, అల్లాడి ఇమ్మనేయులు, కొండేపూడి వెంకటకుమార్ వరి చేలుపై వేపపిండి కషాయం, పాల ఇంగువ,చేపబెల్లం ద్రావణలతో పిచికారీ చేయడం జరిగింది. మండలం లోని ప్రతి గ్రామం లో ని రైతులకు BRC సెంటర్లు దగ్గర కషాయాల పిచికారీ కొరకు డ్రోన్ లను అందుబాటులో ఉంచామని జిల్లా అధికారులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కి అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇంచార్జ్ వానపల్లి సౌజన్య, ఐసీఆర్పి లు సూర్యకుమారి,మాధవి, సుజాత,సుస్మా రైతులు పాల్గొన్నారు...

## సమ్మెలో "సహకార" ఉద్యోగులు నిలిచిపోయిన రైతుల సేవలు



రాయచోటి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 17

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగస్తుల యూనియన్ ల ఐక్య వేదిక పిలుపు మేరకు రాష్ట్రమశీతటా సహకార సంఘాల ఉద్యోగస్తులు గత రెండు నెలలుగా విడతల వారీగా నిరసన కార్యక్రమాలు జరుపుతున్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం చలించక పోవడం తో సోమవారం నుండీ నిరవధిక సమ్మె లోకి వెళ్లడం జరిగింది. ఇందులో భాగం గా సంఘాలకు తాళలు వేసి జుశ్రా కూడా లాగిన్ చేయరాదని పిలుపు ఇచ్చారు. కడప DCCB కి సంబంధించి 75 సంఘాలకు గాను 30 సంఘాలు లాగిన్ అయినట్టు రిపోర్ట్ చూపిస్తున్నది. కానీ సంఘాలతోకానీ CEO లకు కానీ సంబంధం లేకుండా ERP లాగిన్ అయినట్లు తెలుస్తోంది.

ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాక్ష్యులు రెడ్డి బాబు మాట్లాడుతూ సంఘాల సిబ్బంది సమ్మె ఉన్నా కూడా ERP లాగిన్ అవ్వడం మీద అనేక అనుమానాలకు తావిస్తుంది. అంతే కాకుండా ఫైనాన్సియల్ కు సంబందించిన ట్రాన్సక్షన్స్ ఉన్న అన్ని సంఘాలలో ఇలాంటి చర్య తగినది కాదని తెలిపారు. ఎవరు లాగిన్ అయ్యారో తెలియని సాఫ్ట్వేర్ లో మన సహకార సంఘాలు కోట్ల రూపాయల ట్రాన్సక్షన్స్ చేయడం హాస్యాస్పదం గా ఉందన్నారు. సూపర్ వైసర్, డిపార్ట్మెంట్ వారికి కూడా వారి వారి లాగిన్ ఇచ్చారు. వారు కూడా సిబ్బంది నిరసన కు సంఘీభావం తెలిపి ఉన్నారు. అయినా కూడా ఇలా లాగిన్ అవ్వడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కావున వెంటనే సంబంధించిన అధికారులు దీనిపై స్పందించి లాగిన్ వివరాలు అందించవలసినదిగా కోరారు.సంబంధిత PACS డెవలప్ మెంట్ సెల్ కు వెళ్లి లాగిన్ కు సంబదించిన వివరాలు ఇవ్వాలని వినతి పత్రం ద్వారా కోరారు. మరియు సంఘాల యందు సిబ్బంది సమస్యలు కూడ వారి ద్రుష్టి కి తీసుకువెళ్లడం జరిగింది. కడప DPDM ప్రసాద్ గారు దీనిపై సానుకూలంగా స్పందించి తగు వివరాలు వారి పై అధికారులతో చర్చించి త్వరలో అందజేస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా అన్నమయ్య, కడప జిల్లాల సంఘల CEO లు సాబ్జాన్, జాఫర్, లక్ష్మి నారాయణ, ఆన్సర్, ఇందాద్, రవి, నరేష్, ఖాదరవలి, రెడ్డెప్ప రెడ్డి, రవి శంకర్ రెడ్డి, ధర్మ రెడ్డి, రామచంద్ర, వీరాకుమార్, సుబ్బా రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ తో పేదలకు ఆర్థిక భరోసా.
## ఎల్.ఓ.సీలను అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు





మైలవరం ఫిబ్రవరి 17:
జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)

అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు నాణ్యమైన వైద్య సేవల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన పలువురికి మెరుగైన వైద్యసేవల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లు తాజాగా 12 మందికి మొత్తం రూ.23,07,467లు మంజూరయ్యాయి.

వీటిని విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుడు కార్యాలయంలో లబ్దిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మంగళవారం అందజేశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

మైలవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.13 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థికసాయాన్ని పేదలకు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) తెలుగు రైతు బిడ్డ.అంకెం సురేష్ అంకెం ప్రియదర్శిని రెడ్డిగూడెం మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ప్రారంభం కానున్న క్రీస్తు శ్రమల కాల 40 రోజుల దీక్షాదినములు.

- క్రైస్తవ ఉపవాస దీక్ష జ్ఞానదినములు ప్రారంభం.
- పరిశుద్ధ యోహాను లూథరన్ దేవాలయం ..





గోకవరం. జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 18

క్రీస్తు సిలువ శ్రమల దీక్ష జ్ఞాన కాలము.క్రీస్తు 40 రోజుల దీక్షాదినములు.క్రైస్తవ ఉపవాస దీక్ష జ్ఞానదినాలు. నేడు భష్మ బుధవారం నుండి క్రైస్తవులు ఎంతో భక్తిశ్రద్ధలతో పరిపూర్ణ మనస్సుతో పరిశుద్ధంగా 40 రోజుల ఉపవాస దీక్షలను క్రీస్తు మార్గమున నడుచుటకు ప్రయాసపడతూ విశ్వాసంతో ఆచరిస్తారు.పరిశుద్ధ యోహాను లూథరన్ దేవాలయం గురు మండల అధ్యక్షులు. రెవరెండ్. వారా జాషువా దైవజనులు సందేశ ఉపమానం తెలియజేశారు.

వారు ఉపవాస దీక్ష జ్ఞాన కాల 40 రోజు ల ఉపన్యాసాలతో క్రీస్తు శ్రమల సిలువ కాలము జ్ఞానించుకుంటూ సన్మార్గం పయనించాలని క్రైస్తవ సోదర సోదరీమణులు దైవ సందేశాన్ని ఉపదేశించు చున్నారు.“అంతటఆయన(యేసు).“ధర్మశాస్త్రములోను, ప్రవక్తల గ్రంథములలోను, కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడినవన్నియు.నెరవేరినవని“ వారితో (శిష్యులతో) చెప్పిను‘.ప్రభుని శ్రమానుభవము-ప్రవచనాత్మక ధ్యానములు.వసంతకాలములో నీక్షాకూటములకు మన ప్రభుని ‘క్రమచరిత్ర‘ ధ్యానములే హితమైన భూమిక, సత్యవేదములోని 4 సువార్తలలో నున్న సమగ్ర సమాచములో 2/3వ వంతు ప్రభుని 33% సంవల జీవితము, పరిచర్య, ప్రబోధమునకు కేటాయింపబడినది.కేవలము 1/3వ వంతు ఆయన జీవితములోని చివరి వారమునకు అనగా ‘పరిశుద్ధ వారమునకు కేటాయింపబడినట్లు దేవశాస్త్రపండితులువిశ్లేషించిరి.ఇందునుబట్టినలుగురు,సువార్తికులు ప్రభుని ‘శ్రమ మరణ పునరుత్థానమునకు చింత ప్రాధాన్యతనిచ్చితో గ్రహించ) వచ్చును. పరిశుద్దాతుడు ఈ దిన్యతన్యమును మన ఆత్మల రక్షణార్థము అనుగ్రహించెను.దేవుడు రక్షణ సంకల్పములో యేసుక్రీస్తు ద్వారా జరిగించిన అద్వితీయమైన ముఖ్య కార్యములలో ఇది ఒకటి - “దీనివలన మరణము కలిగెనో దానివలననే జీవము కలుగునట్లును.ఒకప్పుడు మానుచేత జయించిన సాతాను మ్రాను చేతనే జయింపబడినట్లును పిలున మ్రాను మీద ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా మానవులకు రక్షణ కలుగునట్లు జేసిను“.పరిశుద్ధ సువార్తలలోని ఆర్తిచరిత్ర. విషయసంపత్తిని పరిశుద్ధవారమునకు తగిన తిథి ప్రాధాన్యతనిచ్చిన మీదట 40దీక్షాదినములకుసాలాభ్యముతోధ్యానాంశములుగా విస్తరింపబడినది.దినముఅనుదిన కార్యక్రమ వివరములను క్రింద ఉదహరింపదగును.భావగీతము అనువర్తితగీతము-ప్రసంగము.ఫిబ్ర.18భస్మబుధవారం.మధ్యవర్తిత్వము.దురాశ.సేవకుడు.దార్శనికము.సార్వభౌముడు.ఆజ్ఞాపాలనము.దర్శనకాలము.నిర్లక్ష్యము.విధేయత.దివ్యస్థితి.ప్రేమ.దైవసుతుడు.భారము. బాహ్యాశద్ధి.పతనావస్థ.హెచ్చరిక.వెూసపోకుడి. సిద్ధపడుట.ఎదురుచూడుము.ముందుచూపు.వివేకము.తరుణములు.అవివేకము.దురభిమానము.భారభరితము.సాత్వీకము.నిరపరాధి.పతనము.దురుద్దేశ్యము.ఆత్మవంచన.అసూయ.అపహాస్యము.సిలువమార్గము.వట్టలాదివారము.క్రీస్తుకుఆహ్వానము.సిలువశక్తి.తగ్గింపు.నూతనసృష్టి.దైవసాన్నిధ్యము.భయపడకుడి.నిరద్మనము.ధర్మకర్తృత్వము.సేవాభావము.జీవమార్గము.దివ్యకర్తవ్యము.08 ఏప్రిల్ 12 అది.నిత్య ఆనందము.లేక, స్వీయ సంఘ సంప్రదాయమును అనుసరించండి. పరిశుద్ధ ఉపవాస దీక్షలు పరిశుద్ధాత్మ తో సంపూర్ణంగా ఆరాధిస్తూ ముగిస్తారు. ఈ అనుదిన శ్రమల కాల దీక్షలకు సంఘ పెద్దలు, స్త్రీల సమాజం, యవ్వనస్తులు, సండే స్కూల్ చిల్డ్రన్స్ దేవాలయంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి దేవుని సేవలు అందిస్తూ ఆహ్వానిస్తారు.

## హెచ్పీ గ్యాస్ ప్లాంట్ వర్క్స్ సమస్యల పరిష్కారానికి ఎంపీ పురందేశ్వరికి వినతిపత్రం
## సమస్యల పరిష్కరిస్తానని వర్కర్స్ కు హామీ ఇచ్చిన ఎంపీ



గోకవరం . జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 18.

గోకవరం గ్రామ పంచాయతీ వీరలంకపల్లి వద్ద ఉన్న హెచ్పీ గ్యాస్ ప్లాంట్ లో పనిచేస్తున్న వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాజమండ్రి పార్లమెంట్ ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరినీ కలిసి వినతిపత్రం అందించారు. హెచ్పీ గ్యాస్ ప్లాంట్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కట్ట శ్రీరామ్ కార్యదర్శి పైలి నాని ఆధ్వర్యంలో ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరినీ కలిసి కంపెనీలో ఉన్న సమస్యలు ప్రధానంగా సకాలంలో జీతాలు వేయకపోవడం,రాజా ఎంటర్ప్రైజెస్ కాంట్రాక్టర్ 8 నెలలు పిఎఫ్ చెల్లించకపోవడం, ఆనంద్ సాయి కాంట్రాక్టర్ 18 నెలల పాటు పబ్లిక్ హాలిడేస్ వెయ్యకపోవడం, పది పదిహేను సంవత్సరాలగా కంపెనీలో పనిచేస్తున్న వర్కర్లకు ఎలాంటి స్కిల్ డెవలప్మెంట్ లేకపోవడం, అన్ని విషయాలపై మేనేజ్మెంట్ కి అనేకసార్లు ఫిర్యాదు చేసిన ఎటువంటి స్పందన లేదని ఆమెకు వివరించారు.


ఈ సమస్యలను పరిష్కరించాలని ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరికి వినతిపత్రం అందించారు.

ఈసందర్భంగా ఎంపీ పురందేశ్వరి వర్కర్స్ యూనియన్ ఎదుర్కొంటున్న సమస్యలను తొందరలోనే పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఎంపీ పురందేశ్వరినీ కలిసిన ఈకార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ కట్ట శ్రీరామ్, సెక్రెటరీ పైలి నాని, సభ్యులు అన్నిబోయిన దుర్గారావు, గొంతున శ్రీనివాస్, ముమ్మల శ్రీనివాస్, కొప్పాక వీరబాబు,గొంతుననాగేశ్వరావు,కొప్పాక దుర్గాప్రసాద్, కొప్పాక వెంకన్న,గాడి దుర్గాప్రసాద్, తదితర యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఆంధ్రా షిర్డి సాయినాధుని 21వ వార్షికోత్సవ మహోత్సవం

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, ఫిబ్రవరి:17**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో విరాజిల్లుతున్న ఆంధ్రా షిర్డి సాయినాధుని ఆలయంలో 21వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. "ఆంధ్రా షిర్డి"గా పేరుగాంచిన ఈ పవిత్రక్షేత్రంలో ఉదయం నుంచే ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఉదయం కాకడహారతితో కార్యక్రమాలు ప్రారంభమై ఆలయప్రాంగణం భక్తజనసందోహంతో కిటకిటలాడింది. గణపతి పూజ, హోమ కార్యక్రమాల్లో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. అనంతరం బాబావారి మూలవిరాట్‌కు నిర్వహించిన పాలాభిషేకంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తమ భక్తిశ్రద్ధలను వ్యక్తపరిచారు.



బాబావారి దర్శనం కోసం భక్తులు బారులు తీరగా, పలువురు ప్రముఖులు కూడా ఆలయాన్ని సందర్శించారు.

అనపర్తిఎమ్మెల్యేతనయుడు,టిడిపి యువనాయకుడు నల్లమిల్లి మనోజ్ దంపతులు మరియు ఆయన కుటుంబసభ్యులు, అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి దంపతులు పాలాభిషేక కార్యక్రమంలోపాల్గొనిప్రత్యేకపూజలునిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

మధ్యాహ్నం నిర్వహించిన అన్నదాన మహారాధన కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిండిన ఈ మహోత్సవ వేడుకలు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని మరింత పెంచాయి.

సాయంత్రం బాబావారిని గ్రామ పురవీధుల్లో ఘనంగా ఊరేగించగా భక్తులు హారతులు పట్టి, భజనలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం మీద ఆంధ్రా షిర్డి సాయినాధుని 21వ వార్షికోత్సవం భక్తి భావాలను పులకరింపజేస్తూ అంగరంగ వైభవంగా ముగిసింది.

# సోషల్ మీడియా సభ్యుడి కుటుంబానికి 10 వేల ఆర్థికసాయం

**పుల్లల చెరువు,ఫిబ్రవరి 18 జనసముద్రం న్యూస్.**
వైసిపి సోషల్ మీడియా సభ్యులు లింగంగుంట్ల. భాస్కర్ తండ్రి రోడ్డుప్రమాదానికి గురై వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వైసిపి మండల యువ నాయకులు, చాపలమడు గు సర్పంచ్ తమ్మినేని. సత్యనారాయణ రెడ్డి భాస్కర్ కుటుంబసభ్యులకు 10 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ ఆర్థిక సాయాన్ని మండల పరిషత్ ఉపాధ్యక్షులు లింగంగుంట్ల రాములు కుటుంబసభ్యులకు మంగళ వారం అందించారు.



# ద్వారకాతిరుమల మండలానికి ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 2.2 కోట్లు నిధులు మంజూరు..



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 17 ద్వారకాతిరుమల.**
ద్వారకాతిరుమల మండలానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 2.2 కోట్లు నిధులు మంజూరు చేసిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు. వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం రామన్నగూడెం గ్రామ పంచాయతీకి రూ. 1.12 కోట్లు, జి. కొత్తపల్లి గ్రామ పంచాయతీకి రూ. 40 లక్షలు, ఎం. నాగులపల్లి గ్రామ పంచాయతీకి రూ. 25 లక్షలు, వెంకటకృష్ణాపురం గ్రామ పంచాయతీకి రూ. 15 లక్షలు, దొరసానిపాడు గ్రామ పంచాయతీకి రూ. 10 లక్షలు కేటాయించారు. ఈ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి ఊపందుకుంటాయని నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# మాఘ అమావాస్య" సమస్త లోక సుఖినోభ వంతు..!!

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్**
**ఫిబ్రవరి 19 జన సముద్రం న్యూస్**
మాఘ అమావాస్య, అత్యంత పవిత్రమైన రోజులలో మాఘ అమావాస్య ఒకటి.
దీనిని మౌని అమావాస్య, మాఘీ అమావాస్య అని కూడా అంటారు...
అందుకే ఈరోజున పూజలు చేసేవారంత మౌనవ్రతం చేస్తారు, గంగానది నీరు మౌని అమావాస్య నాడు అమృతంగా మారుతుందని నమ్ముతారు.
దీనివల్ల ఆరోజు స్నానం చేయటానికి గంగానది ముఖ్యమైన నదిగా మారింది.
కేవలం మౌనీ అమావాస్య రోజు మాత్రమే కాకుండా ఈ నెల మొత్తాన్ని అత్యంత పవిత్ర మాసంగా భావిస్తారు.
పుష్య పూర్ణిమ రోజు మొదలు పెట్టి మాఘ పూర్ణిమ వరకు వ్రతాన్ని పూర్తి చేస్తారు.
ఈరోజు సాధువులు మౌనంగా ఉంటారు, దీన్ని జ్ఞానంను నిద్రలేపే చర్యగా భావించి, దానికోసం మాటలు అవసరం లేదని భావిస్తారు.
చందమామ మన మనస్సులను నియంత్రించే గ్రహమని నమ్ముతుంటారు.




మౌని అమావాస్య నాడు చంద్రుడు మనకు కనిపించడు.
ఈ రోజు మాట్లాడే మాటలు, తీసుకునే నిర్ణయాలు మంచి ఫలితాలను కలిగించవు అని అంటుంటారు. శ్రీకృష్ణుడు భగవద్గీతలో చెప్పినట్లు "మన మనస్సే మనకి గొప్ప స్నేహితుడు, అందుకని దానికి సరిగ్గా శిక్షణనిస్తే నియంత్రణలో ఉంటుంది. దానికి మీ మీద నియంత్రణనిస్తే అదే గొప్ప శత్రువుగా మారవచ్చు." శరీరాన్ని, మనస్సును, ఆత్మను శుద్ధిచేసుకోవడానికి పవిత్రనదుల్లో స్నానం చేయడం, మౌనంగా ఉండాలనేది ఈ అమావాస్య ప్రతీతి....
పితృపూజ చేయటానికి మౌని అమావాస్య మంచిరోజు. ఈరోజు మీరు మీ పూర్వీకులను గుర్తు చేసుకుని, వారి జ్ఞాపకాలను గౌరవిస్తూ, వారి ఆశీస్సులు పొందుతారు. ధ్యానం చేయడమనేది చాలా మంచి ప్రక్రియ. అలాగే మంతాలను ఉచ్ఛారించడం, సంగీతం వినడం వలన మనసు శాంతిగా ఉంటుంది. చంద్రుడితో సంబంధం ఉన్నందున రుద్రాక్షమాలను ఈరోజు మీరు ధరించవచ్చు. కాకపోతే రుద్రాక్షలు ద్విముఖి లేదా పదహారుముఖి అయివుండాలి. ఇవి వేసుకున్నవారికి ఆందోళన తగ్గి ప్రశాంతత ఏర్పడుతుంది. మౌని అమావాస్య నాడు శనీశ్వరుడిని కూడా పూజిస్తారు. నువ్వులు లేదా తిల్ నూనెతో ఈ రోజు శనీశ్వరుడికి అభిషేకం చేస్తారు. మౌని అమావాస్య రోజు ప్రతి ఒక్కరూ ఉపవాస దీక్షలతో వారి ఇష్టదైవానికి పూజలు చేసుకొని, వారి స్తోమతకు తగ్గట్టుగా దానధర్మాలను చేయాలి. ముఖ్యంగా నువ్వులు, నల్ల బట్టలు, నూనె వంటి వస్తువులను దానం చేయటం వల్ల శుభం జరుగుతుంది. అదేవిధంగా ఈ మౌని అమావాస్య రోజు సాక్షాత్తు ఆ విష్ణు భగవానుడికి నువ్వుల నూనెతో దీపారాధన చేయడం వల్ల సకల సంపదలు కలుగుతాయని ఆధ్యాత్మిక పండితులు చెబుతున్నారు....

# యర్రబాలెం లో నేడు జరుగనున్న ఉచిత కంటి వైద్య శిబిరం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, ఫిబ్రవరి 17;**
గజ్జల హాస్పిటల్ సత్తెనపల్లి వారిచే నేడు సాయంత్రం 4గం.ల నుండి 7గం.ల వరకు వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో గల పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం జరుగును. కావున కంటి సమస్యలు ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించబడును. పరీక్షలు అనంతరం ఆపరేషన్ అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఆపరేషన్ చేపించబడును.
ఈ వైద్య శిబిరం యర్రబాలెం గ్రామ పెద్దలు సహకారంతో జరుగుతుంది.



# బాలికను దారుణంగా చంపి ఆపై డ్రమ్ము లో కుక్కిన కిరాతకుడు








**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 18 ఫిబ్రవరి :-**
మదనపల్లి పట్టణం లోని కాట్లాటపల్లి రోడ్డులో నివాసం ఉంటున్న చేనేత కార్మికుడు గోపీనాథ్ కుమార్తె రిషిక ప్రియా (7) సోమవారం సాయంత్రం 4.30 గంటలకు అదృశ్యమైనట్లు తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాయంకాలం సైకిల్ తొక్కుకుంటూ సరదాగా గడుపుతున్న సమయంలో ఒక్కసారిగా బాలిక కనపడకపోవడంతో హానికంగా కలవడం రేపింది.

ఫిర్యాదు అందిన వెంటనేవన్ టౌన్ పోలీసులు బాలిక ఆచూకీ తెలపాల్సిందిగా పత్రికా ప్రకటన జారీ చేసి సోషల్ మీడియాలో విస్తృతంగా సర్కులేట్ చేశారు. తర్వాత సీసీ కెమెరా ఆధారంగా రిషికప్రియను ఓ వ్యక్తిని దారుణంగా చంపి డ్రమ్ములో కుక్కినట్లు గుర్తించి, హత్య జరిగినట్లు నిర్ధారించారు. అదే కాలనీకి చెందిన కులవర్ధన్ అనే యువకుడు అమ్మాయిలు మాయమాటలు చెప్పి తన ఇంటికి తీసుకెళ్లి అఘాయిత్యం చేసి కిరాతకంగా చంపి ఒక డ్రమ్ములు కుక్కడం జరిగింది. పోలీసులు కులవర్ధన్ ను అరెస్టు చేసి బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి జిల్లా బోధనా ఆస్పత్రికి తరలించారు.

**తరలివచ్చిన ప్రజలు:-**
విషయం తెలుసుకున్న విపక్షాలు, ప్రజా సంఘాలు, ప్రజలు హిజ్రాల సైతం ఏకమై అంతకుడి ఇంటి పైట పెద్ద ఎత్తున ధర్నాకు దిగి ఆందోళన చేపట్టి హంతకుడిని జైలులో పెట్టి కాపాడకుండా మాకు ఇవ్వండి ప్రజా కోర్టులో ఇప్పుడే ప్రజల ముందర చంపాలని పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు. ఆగ్రహ జ్వాలలతో ఉప్పొంగుతున్న ప్రజలను అదుపు చేయడం పోలీసులు వల్ల కూడా కాలేదు. ఇంతటి దారుణానికి హిజ్రాల సైతం హంతకుడు ఇంటి ముందుకు వచ్చి ధర్నాకు దిగారు. ఈ అలజడిలో ఓ అమాయక యువకుడు హంతకుడికి సన్నిహితంగా ఉన్నాడన్న అనుమానంతో ప్రజలు పిడుగులు గుద్దారు. పరిస్థితిని చెత్త దిద్దేందుకు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో డిఎస్పి పోలీస్ సిబ్బందితో చక్కదిద్దడానికి ప్రయత్నించారు. ఈ విషయమై కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కూడా హుటాహుటిన మదనపల్లికి బయలుదేరి వచ్చారు.

**విపక్షాల డిమాండ్:-**
వైఎస్ఆర్సిపి మదనపల్లి సమన్వయకర్త నిస్సార్ మహమ్మద్ ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు చిన్నారి ఇంటి వద్ద మరియు నీరు గట్టు వారి పల్లి సర్కిల్లో ధర్నాకు దిగి చిన్నారి ఇంటికి సంఘీభావంగా నిలిచారు.

సందర్భంగా నిసార అహ్మద్ మాట్లాడుతూ గంజాయి మత్తు పదార్థాల నియంత్రణ లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని దీనివల్లే ప్రియా హత్యకు పాల్పడిందని విమర్శించారు. హత్యకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ డిమాండ్ చేశారు. భాదిత కుటుంబ సభ్యులతో కలిసి నీరుగుట్టువారిపల్లి రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా నిస్సార్ చిన్నారి రిషిక ప్రియా చిన్నారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అసాంఘిక కార్యక్రమాలకు మత్తుపదార్థాలు కారణమని మండిపడ్డారు. మదనపల్లె ప్రాంతంలో విచ్చలవిడిగా గంజాయి, ఎటూ చూసిన బెల్టు షాపులు ఉన్నాయని ఆరోపించారు. అక్రమ మద్యం విచ్చలవిడిగా దొరకడం వలన అసాంఘిక కార్యక్రమాలు పెరిగాయని అన్నారు. అరికట్టాల్సిన పోలీసులు చోద్యం చూస్తున్నారని విమర్శలు గుప్పించారు. రిషిక ప్రియా హత్యకు పాల్పడిన వ్యక్తిపై ఇప్పటికే పలు కేసులు వున్నాయని అలాంటి మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. సమస్యను పరిష్కరించేందుకు కచ్చితంగా కృషి చేస్తామని సర్ది చెప్పారు.

# భూమి పూజ చేసిన సొసైటీ చైర్మన్



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 17 ద్వారకాతిరుమల.**
గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో ద్వారక తిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో రూ. 40 లక్షల రూపాయల ఉపాధిహామీ నిధులు ఎమ్మెల్యే మంజూరు చేశారు.
తిమ్మాపురం గ్రామం నుంచి మలసానికుంట వెళ్లే ప్రధాన రహదారి సి సి రోడ్ నిర్మాణానికి మంగళవారం భూమి పూజ చేసి పని ప్రారంభించిన ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు పాటించి సిసి రోడ్ నిర్మాణం త్వరితగతిన పని పూర్తి చేయాలని ఆయన కాంట్రాక్టర్ కు సూచించారు .నిరంతరం రోడ్ నిర్మాణ పనులు పర్యవేక్షించాలని, ఇంజనీరింగ్ అసిస్టెంట్, భ్రమరాంబను ఆదేశించారు.
గ్రామానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకి గ్రామ పార్టీ తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ సభ్యులు కొయ్యలమూడి వెంకట సరిత రామ్మోహన్ రావు , గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంట శ్రీనివాసరావు , మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్ , గ్రామ పార్టీ నాయకులు , ఆచంట సత్యనారాయణ , కానుమిల్లి విష్ణు , ఆచంట దుర్గారావు , గరిమెళ్ళ నరసింహారావు ,మేడికొండ వెంకటరత్నం కొయ్యలమూడి రాజా ,తదితరులు పాల్గొన్నారు.

# సీతానగరం మండలంలో సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ

**తూర్పుగోదావరి / సీతానగరం / ఫిబ్రవరి 17 / జనసముద్రం న్యూస్ :**
రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సిఫార్సుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో లబ్ధిదారులకు జనసేన పార్టీ 'నా సేన కోసం నా వంతు' రాష్ట్ర కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పాల్గొని చెక్కులను పంపిణీ చేస్తారు. ఇనుగంటివారిపేట, ముగ్గళ్ళ రాపాక, రఘుదేవపురం, కూనవరం గ్రామాల్లో మొత్తం సుమారు 20 మంది లబ్ధిదారులకు చెక్కులను నేరుగా అందించారు.
ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వసంతోత్సవం





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**ఫిబ్రవరి 17 ద్వారకాతిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షేత్రపాలకునిగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా మంగళవారం ఉదయం వసంతోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్లను పల్లకి పై ఉంచి ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులు ఇచ్చారు.
అనంతరం వసంతాలను మంత్రోచ్చారణల నడుమ స్వామివారికి సమర్పించి భక్తులకు అందజేశారు.
నూతనంగా నిర్మించిన శివ మండపంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం క్షేత్ర పురవీధుల్లో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గ్రామోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు భక్తులపై వసంతాన్ని తిలకించారు. పూర్ణాహుతి, దీక్ష విరమణ, ధ్వజ అవరోహణ నిర్వహించారు. దీనితో ఉత్సవాలు ముగిశాయి. ధ్వజ అవరోహణ అనేది ఉత్సవాలు ప్రారంభంలో ఎగరవేసిన జెండాను ధ్వజాన్ని దించడం దీని ద్వారా ఉత్సవాలు ముగుస్తాయని అర్చకులు తెలిపారు. రాత్రి ఆలయ ద్వాదశ ప్రదక్షిణలు వైభవంగా జరిగాయి.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీలకు భారీ జరిమానా

**తూర్పుగోదావరి / సీతానగరం /**
**ఫిబ్రవరి 17 / జనసముద్రం న్యూస్ :**
సీతానగరం మండలంలోని ములకలంక ఇసుక ర్యాంపు వద్ద నిబంధనలకు విరుద్ధంగా, ఎటువంటి బిల్లులు లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను గత శుక్రవారం రాత్రి మైనింగ్ అధికారులు సీజ్ చేసిన సంగతి తెలిసిందే. కాగా అధికారులు మంగళవారం సదరు లారీలకు భారీ జరిమానా విధించారు. AP 39N 1179 లారీకి 40 వేల రూపాయలు, AP 39 WL 9159 లారీకి 68 వేల రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్ఐ రామ్ కుమార్ తెలిపారు. ఇసుక ర్యాంపుల నిర్వహణలో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మైనింగ్ అధికారులు హెచ్చరించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# ప్యాకేజీ ప్రెస్ మీట్ లు ఇంకెన్నాళ్లు

- కూటమి ప్రభుత్వంపై విమర్శలా...
- బిబిపాఠంశెట్టి వా లేక ప్యాకేజీ శెట్టివా???..
- బిబిబిగోకవరం టిడిపి నాయకులు నాయకులు



**గోకవరం.జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 18**

జగ్గంపేట నియోజకవర్గం లోని కిర్లంపూడి నుండి జగ్గంపేట,గండేపల్లి మీదుగా గోకవరం మండలానికి రోడ్లపై పాఠంశెట్టి నడుచుకుని వస్తే అభివృద్ధి కనపడుతుంది తప్ప, వైసిపి ఇచ్చిన స్క్రిప్ట్ చదివితే ప్యాకేజీ తప్ప అభివృద్ధి కనబడదని గోకవరం టిడిపి నాయకులు పాఠంశెట్టి కి హిత బోధ చేశారు. నీ అభివృద్ధికి ప్యాకేజీ నిధులు రావని అప్పుడప్పుడు ప్రెస్ మీట్ లు పెడుతున్నావని గోకవరం టిడిపి నాయకులు పాఠం శెట్టి ని హెచ్చరించారు.

మంగళవారం నాడు గోకవరం టిడిపి నాయకులు స్థానిక మండల కార్యక్రమం పైలా శ్రీనివాసరావు ఇంటి వద్ద పత్రికా సమావేశం ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వ 18 నెలల కాలంలో అభివృద్ధిని వివరించారు. జగ్గంపేట అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్ మాట్లాడుతూ..

నియోజకవర్గం లో జగ్గంపేట శాసనసభ్యులు ,టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ కొన్ని వందల కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసారని , వాటితో పాటుగా తాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ కు 54 కోట్ల నిధులతో మెగా కంపెనీకి టెండర్ పూర్తి అవ్వడం జరిగిందన్నారు.మల్లవరం ఎత్తిపోతల పథకం కోసం 140 కోట్లతో క్యాబినెట్ ఆమోదం పొంది,డిపిఆర్ దశలో ఉందన్నారు. నియోజవర్గంలో నాలుగు మండలాలు కలిపి ఎన్ఆర్ఈజీఎస్ పల్లె పండగ ద్వారా 80 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు పూర్తి పూర్తి చేయడం జరిగిందన్నారు. 21 కోట్లతో బీటీ రోడ్లు పూర్తి చేశారన్నారు. కోర్టు పరిధిలో ఉన్న తానా సెంటర్ బ్రిడ్జి అంశాన్ని ఫిర్యాదుదారులతో మాట్లాడి కేసును ఉపసంహరించుకునే విధంగా చర్యలు చేపట్టారన్నారు. సత్య సాయి మంచి నీటి పథకం లో పని చేస్తున్న ఉద్యోగస్తులకు జీతాలు పెండింగ్ ఉన్నాయని, పైప్ లైన్ లు మరమ్మత్తులు కోసం రెండు జిల్లాలలో ఉన్న కలెక్టర్ తో మాట్లాడి మార్చి నెల నాటికీ ప్రజలకు తాగు నీరు అందే విధంగా చర్యలు తీసుకున్నట్లు ఇప్పటికే ఎమ్మెల్యే తెలిపారు అన్నారు. సత్యసాయి కార్మికుల కోసం 80 లక్షల రూపాయలను మంజూరు చేయించి వారికి జీతాలు ఇవ్వడం జరిగిందన్నారు.

**సూరంపాలెం ప్రాజెక్ట్చైర్మన్ఉంగరాల రాము మాట్లాడుతూ..**

.అభివృద్ధి ధ్వేయంగా ముందుకు వెళ్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అని ఇలాంటి ఎమ్మెల్యే పై విమర్శలు చేయడం సరికాదని, విమర్శించే స్థాయిని కాదని ఎన్నారైల ద్వారా కోట్ల రూపాయలు లబ్ధి పొందిన నీవు ఎదుటివారిని విమర్శించడం తగదన్నారు. నీవు చేసిన రెండు చోట్ల దొంగ దీక్షలు చేపట్టాలని , ఆయా గ్రామాల్లో నీకు మెజార్టీ రాలేదని , డిపాజిట్ కూడా దక్కించుకోలేని నిన్ను ప్రజలు నమ్మడం మానేసి సేన కాలమైందన్నారు. ఊర్లలో అదేవిధంగా ఇప్పటికె కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తుందని తెలుసుకొని విమర్శలు చేయాలని తెలిపారు. అంతేకాకుండా ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న రంప ఎర్రంపాలెం,తంటికొండ రోడ్లు, జగ్గంపేట నుండి గోకవరం ప్రధాన రోడ్డు బిటి రోడ్డు వేయించడం జరిగిందని తెలిపారు. మండల అధ్యక్షులు పిల్లా చంటిబాబు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ ,తంటికొండ దేవస్థానం మాజీ చైర్మన్ బద్దిరెడ్డి బాబి మాట్లాడుతూ వైసీపీ ఇచ్చిన స్క్రిప్ట్ చదవడం మానుకొని , నియోజవర్గంలో జరిగిన అభివృద్ధిని కళ్ళు తెరిచి చూడాలన్నారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా సొంత ఖర్చుల నవ వధువుకు సహాయం అందిస్తున్నారని అది నీ కంటికి కనిపించదని, చదువుకున్న నిరుద్యోగులకు ఉచితంగా ట్రైనింగ్ ఇప్పించి ఉద్యోగస్తులుగా తీర్చిదిద్దిన సంగతి నీకు కనపడదని , ప్రతి సోమవారం అన్న క్యాంటీన్ నిర్వహణ నీకు కనపడదని,ప్యాకేజీ తో నీ కళ్ళకు మసకలు కమ్మాయ్యని కేవలం నీ ప్యాకేజీ తప్ప నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి నీకు కనపడదని , ఎప్పటికైనా కళ్ళు తెరిచి చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో గోకవరం సొసైటీ మాజీ చైర్మన్ దాసరి తమ్మన్న దొర,తంటికొండ దేవస్థాన చైర్మన్ బద్దిరెడ్డి అచ్చ న్న దొర, టిడిపి సీనియర్ నాయకులు దాసరి సీతారామకృష్ణ, తిరుమలయపాలెం సర్పంచ్ పురంశెట్టి శివాజీ, భూపతిపాలెం స్కూల్ చైర్మన్ గళ్ళ రాము,పులపర్తి బుజ్జి,పోసిన ప్రసాద్, పల్లెల బాబి, బద్దిరెడ్డి రవి, ఆచంట రాజు, మండిగ గంగాధర్, పోతాబత్తుల శ్రీనివాసరావు,చీకట్ల రాజు, యాల శేషు, సన్యాసిరావు,చోడిశెట్టి గోపీనాథ్ గుప్తా, ఆనంద్, సామంతుల లాజరు తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్‌లో దారుణం: పంట పొలాల్లో వ్యక్తి దారుణ హత్య





**చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ**
**మొయినాబాద్ జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 17**

మొయినాబాద్ మున్సిపల్ లోని కాశీం బౌళి, రెయిన్‌బో క్రికెట్ గ్రౌండ్ పక్కన ఉన్న పంట పొలాలు. మృతదేహం రక్తపు మడుగులో పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

పోలీసులు సమాచారం అందుకున్న వెంటనే మొయినాబాద్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్ మరియు డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలను సేకరిస్తున్నారు.

హత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. మృతుడు ఎవరు? పాత కక్షల వల్ల ఈ హత్య జరిగిందా లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ ఘటనతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ముమ్మరం చేశారు.

# వసతి గృహ విద్యార్థులకు ఆహార నాణ్యత పెంచాలి: యార్లగడ్డ
## వారం రోజుల్లోనే మార్పు రాకుంటే చర్యలు తప్పవు







**గన్నవరం,జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 17 :**

గన్నవరం నియోజకవర్గంలోని వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు ఇస్తున్న ఆహారం నాణ్యత పెంచాలని ప్రభుత్వ విప్,గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశించారు. ఎస్సీ, బీసీ హాస్టళ్ల పనితీరుపై ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా విద్యార్థుల ఇబ్బందులను స్వయంగా పరిశీలించేందుకు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. గన్నవరం దావాజీగూడెంలోని వసతి గృహాలను మంగళవారం రాత్రి సందర్శించిన ఆయన, విద్యార్థులతో నేరుగా ముచ్చటించారు. భోజనం నాణ్యత ఎలా ఉంది? చదువు ఎలా సాగుతోంది?ఏవైనాఇబ్బందులు ఎదుర్కొంటున్నారా? అని ఆరా తీశారు. ఆకస్మిక తనిఖీ అనంతరం, గన్నవరం నియోజకవర్గంలోని 13 హాస్టళ్ల వార్డెన్లు సంబంధిత అధికారులతో యార్లగడ్డ వెంకట్రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల్లో మసిద్ధ గృహాలను విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. తాను తదుపరి తనిఖీకి వచ్చే సమయానికి విద్యార్థుల నుంచి ఒక్క ఫిర్యాదు వచ్చినా సహించేది లేదని తప్పులు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి హాస్టల్‌లో విద్యార్థులకు వేడి నీటి కోసం గీజర్లు ఏర్పాటు చేయాలని, అలాగే దోమల బెడద లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టల్ విద్యార్థులకు భద్రత పెంచేందుకు ప్రాంగణాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయాలని సూచించారు. వెనుకబడిన వర్గాల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని విద్యార్థులకు పెట్టె ఆహారం విషయంలో రాజీ పడకూడదన్నారు. అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించి, కనీస అవసరాలన్నీ తీర్చాలని సూచించారు. నియోజకవర్గంలోనిహాస్టళ్లలో ఉన్న సమస్యలన్నింటినీ త్వరితగతిన పరిష్కరిస్తానని, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే తన ప్రాధాన్యత తొలి అని యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేసారు.

# సర్పంచ్ కందురి మాధవి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన గ్రామ సభ

**శంకర్ పల్లి,(జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి17)**

ఆలంఖాన్ గూడ గ్రామంలో గ్రామ సభను గ్రామ సర్పంచ్ కందురి మాధవి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై గ్రామ ప్రజలతో విస్తృతంగా చర్చించారు.ఈ సమావేశంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి నవీన్, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను గ్రామ సభలో తెలియజేయగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.


గ్రామ సభలో ప్రధానంగా ప్రస్తావించిన సమస్యలు:
గుట్టపై స్మశాన వాటికకు విద్యుత్ పునరుద్ధరణ చేసి నీటి సదుపాయం కల్పించడం, నర్సరీకి వాటర్ పైప్ ,విద్యుత్ మీటర్ ఏర్పాటు చేయడం, గ్రామ గేట్ వద్ద గ్రామ నేమ్ బోర్డు ఏర్పాటు చేయడం, ఆలంఖాన్ గూడ నుండి స్మశాన వాటిక వరకు అంతిమ యాత్ర వాహనం అందుబాటులో ఉంచడం, చిన్నరెడ్డి గూడలో మోరి శుభ్రపరచడం, గ్రామపంచాయతీ ట్రాక్టర్ మరమ్మత్తు చేయించడం, డ్వాక్రా గ్రూప్ దగ్గర వాటర్ లైన్ మరమ్మత్తు చేయించడం, గుణగారి మల్లారెడ్డి ఇంటి వద్ద వాటర్ లైన్ లీకేజ్ సరిచేయించడం, ఎల్లమ్మ గుడి పరిసరాలు శుభ్రపరచడం, చిన్నరెడ్డి గూడలో వాటర్ ట్యాంక్ వద్ద డ్రైనేజ్ లైన్, మెయిన్ వాల్ మరమ్మత్తు చేయడం, బోర్ నుండి మినీ ట్యాంక్‌లకు పైపులు ఏర్పాటు చేయడం, దుర్గమ్మ గుడి వద్ద బోర్‌కు 3 ఫేజ్ మోటార్ ఏర్పాటు చేయడం, వాటర్ ట్యాంక్ ఓవర్‌ఫ్లో నీరు గ్రామానికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవడం, డ్వాక్రా బిల్డింగ్ వద్ద మట్టి పోసి ఫెన్సింగ్ వేయించడం, అంగన్వాడి పాఠశాలను గ్రామ ప్రాథమిక పాఠశాల వద్దకు మార్చడం, విరాంజనేయ గుడి వద్ద చెట్లు తొలగించడం, బొడ్రాయి పైకి లేపడం వంటి సమస్యలను గ్రామ ప్రజలు ప్రస్తావించారు.

ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల సహకారం అవసరమని ఆమె కోరారు.

# శ్రీ వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళం

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**ఫిబ్రవరి 17 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి మంగళవారం విజయవాడవాస్తవ్యులు పాలడుగు కృష్ణమోహన్ కుటుంబ సభ్యులు రూ. 1,00,000/- ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దాతలకి దేవస్థానం ఏఈఓ నటరాజు రావు దాతను అభినందించి విరాళం బ్రాండును అందజేశారు.



# చిట్ ఫండ్స్ సంస్థలపై ఫిర్యాదుల స్వీకరణ,
# ఆదిలాబాద్ సహాయ చిట్స్ రిజిస్ట్రార్ సోగాల చంద్రశేఖర్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
**ఫిబ్రవరి 17, 2026:**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కనకదుర్గ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ తో పాటు అచల, భవితశ్రీ, అక్షర, శుభనందిని చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలలో చిట్టీ వేసి డబ్బులు తిరిగి పొందని ఖాతాదారులు తమకు రావలసిన డబ్బులు పొందుటకు గాను తమ వద్ద గల రసీదులు, తగిన ఆధారాలతో 7 రోజుల లోగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సహాయ చిట్స్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని ఆదిలాబాద్ సహాయ చిట్స్ రిజిస్ట్రార్ సోగాల చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి ఫిబ్రవరి 17:**



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, అధికారులు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డాక్టర్ రమ్య, తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ స్వయంగా ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థుల ఆరోగ్యం పై నులిపురుగులు తీవ్ర ప్రభావం చూపుతాయని, వీటి వల్ల రక్తహీనత, పోషకాహార లోపం కలిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో రాణించగలరని, అందుకే ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న ఈ మాత్రలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరస్వతి బాలు నాయక్, ప్రధానోపాధ్యాయులు శేష్ రెడ్డి, మస్తాన్ వలి, లాలు నాయక్ పాఠశాల సిబ్బందితో పాటు ఆరోగ్య శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు.

# సీఎం కి గోదావరి పుష్కరాలను ప్రణాళికను వివరించిన ఎమ్మెల్యే మద్దిపాటి.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 17 ద్వారకతిరుమల.**

రాజమండ్రి రాబోయే గోదావరి పుష్కరాలు ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే మహత్తర ఆధ్యాత్మిక మహోత్సవం. లక్షలాది భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని సమగ్ర ప్రణాళికను మంగళవారం ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి వివరించారు.

**ముఖ్యాంశాలు:**
ముందస్తు ప్రణాళిక అన్ని శాఖల సమన్వయం.
ఘాట్ల వద్ద సురక్షిత స్నాన ఏర్పాట్లు.
పరిశుభ్రత, తాగునీటి సదుపాయం. ట్రాఫిక్ నియంత్రణ ప్రత్యేక రవాణా ఏర్పాట్లు.
వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు.
సి సి టీవీ, డ్రోన్లు మరియు ఏఐ ఆధారిత పర్యవేక్షణ.
పుష్కరాల నిర్వహణలో ఏఐ వినియోగంపై ప్రత్యేక ప్రణాళికను ముఖ్యమంత్రి కి వివరించగా, ఆయన ఎంతో సానుకూలంగా స్పందించి "ఇంకా మెరుగుపరచి అమల్లోకి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో గోరంట్ల బుచ్చియచౌదరి పాల్గొన్నారు.

# ప్రశాంతపూరి తండాలో ఉచిత వైద్య శిబిరం కామినేని వైద్య బృందం సేవలు

**చింతపల్లి ఫిబ్రవరి17 :జనసముద్రంన్యూస్ ప్రతినిధి :**



చింతపల్లి మండలం ప్రశాంతపూరి తండా గ్రామంలో గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కామినేని హాస్పిటల్స్ వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ కేతవత్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ శిబిరంలో గ్రామస్థులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. రక్తపోటు, షుగర్, సాధారణ జ్వరాలు, శ్వాస సంబంధిత సమస్యలు తదితర అనారోగ్యాలపై వైద్యులు పరీక్షలు చేసి, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి శిబిరాలు కొనసాగిస్తామని వైద్య బృందం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతవత్ శ్రీనివాస్ ఉపసర్పంచ్ బాణావత్ జ్యోతి ,సెక్రెటరీ పద్మ వార్డు మెంబర్లు లచ్చిరం, బాలసింగ్ ,సంతోష,శ్రీజ , లక్ష్మీ,వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు

# శంకర్పల్లిలో ఘనంగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు



**శంకర్ పల్లి,(జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి17)**

శంకర్పల్లిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా రెడ్డి చౌరస్తా ఎక్స్‌రోడ్డు వద్ద నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మలిదశ ఉద్యమంతో తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ గారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram